


# నవభూమి

జిల్లా అనుబంధం

07 జులై,2025 సోమవారం పేజీలు:11

www.epaper.navabhoomi.in


నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా

# ప్రభుత్వ పాలన

- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- నిరుపేదలకు 22 వేల 500 కోట్లతో నాలుగున్నర లక్షల ఇందిరమ్మ ఇండ్ల మంజూరు
- మహిళలకు 5 సంవత్సరాల్లో లక్ష కోట్ల వడ్డీ లేని రుణాలు పంపిణీ
- 8 వేల కోట్ల రూపాయలతో యువ వికాసం పథకం అమలు
- ముదిగొండ మండలంలో పర్యటించి రోడ్డు అభివృద్ధి, లైబ్రరీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి ముదిగొండ మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన డిప్యూటీ సిఎం

**ఖమ్మం నవభూమి బ్యూరో, జూలై 06:** నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పాలన సాగిస్తున్నదని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆదివారం ముదిగొండ మండలంలో పర్యటించారు. రమదమండవ గ్రామంలో 11 కోట్లతో చేపట్టిన పెదమండవ నుండి వల్లభి ఆర్ అండ్ బి రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. బాణాపురం గ్రామంలో 10 లక్షలతో నిర్మించనున్న లైబ్రరీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం వనంవారి కిష్టాపురం లోని ఎస్.వి. కన్వెన్షన్ హాల్ లో 541 మంది ముదిగొండ మండల ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం ఒక్కో నియోజకవర్గానికి 3 వేల 500 చొప్పున రాష్ట్ర వ్యాప్తంగా 4 లక్షల 50 వేల ఇండ్లను 22 వేల 500 కోట్లతో మొదటి విడతలో ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. గత పాలకులు 10 సంవత్సరాల పాటు పాలన చేసి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి పేదలకు అందించడంలో వైఫల్యం చెందారని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖమ్మం నుంచి ఆదిలాబాద్ కు పాదయాత్ర నిర్వహించిన సమయంలో





పేదలకు ఇచ్చిన మాట నేడు నెరవేరుస్తున్నామని అన్నారు. నిరుపేదలకు మొదటి విడతలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు. గౌరవప్రదంగా గడిపేందుకు సొంతింటి అవసరం చాలా ఉందని అన్నారు. తొలి ఏకాదశి వంటి పండుగ రోజు నాడు పేదలకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రతి రూపాయి ఆదా చేస్తూ పేదలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. రేషన్ కార్డుదారు కుటుంబాలకు సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని, అనారోగ్యంతో బాధపడే పేదల కోసం ఆరోగ్య శ్రీ పరిమితి 10 లక్షలకు పెంపు చేశామని అన్నారు. 10 సంవత్సరాల పాటు గత ప్రభుత్వం వడ్డీ లేని రుణాలు అందించలేదని, ప్రజా ప్రభుత్వం సంవత్సరానికి 20 వేల కోట్ల వరకు వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామని, 5 సంవత్సరాల పాటు మహిళలకు లక్ష కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయనున్నట్లు అన్నారు. మహిళలకు రాష్ట్రంలో ఎక్కడికి ప్రయాణం చేసినా ఉచితంగా వెళ్ళే విధంగా ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం కల్పించామని తెలిపారు. పిల్లలకు ఆంగ్ల బోధన విధానంలో విద్య అందించేందుకు యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం జరుగుతున్నాయని అన్నారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గృహాలకు సరఫరా చేస్తున్నామని అన్నారు. 21 వేల కోట్ల రూపాయలతో రైతులకు 2 లక్షల రుణ మాఫీ పూర్తి చేశామని అన్నారు. రైతుకు పెట్టుబడి సహాయం క్రింద ఎకరానికి 12 వేల రూపాయల రైతు భరోసా అమలు చేస్తున్నామని మొదటి విడత 9 రోజులలో 9 వేల కోట్లు చెల్లించామని, ఇప్పటివరకు మొత్తం 17 వేల 500 కోట్ల రూపాయలు అందించామని అన్నారు. భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నామని చెప్పారు. గురుకులాల్లో 40 శాతం డైట్ చార్జీల పెంపు, 56 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేశామని, రాజీవ్ యువ వికాసం క్రింద 8 వేల కోట్ల రూపాయలతో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గిరిజనులకు ఇందిరా గిరి జల వికాసం పథకం క్రింద పోడు భూముల అభివృద్ధి, సోలార్ విద్యుత్ పానెల్స్ ఏర్పాటు చేశామని అన్నారు. రెప్ప పాటు కూడా కరెంటు పోకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. వ్యవసాయ పంపు సెట్లకు ఇప్పటి వరకు 17 వేల 500 కోట్ల రూపాయలు ప్రభుత్వం చెల్లించిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం 6 వేల కోట్లు చెల్లించామని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కారణంగా పేదలకు మిగులుతున్న డబ్బులు జాగ్రత్తగా జమ చేసుకుంటే పేదరికం తగ్గిపోతుందని అన్నారు. పేదలు సొంత ఇంటి నిర్మాణం పూర్తి చేసుకునీ గృహ ప్రవేశానికి పిలిస్తే తప్పనిసరిగా వస్తామని అన్నారు. లబ్ధిదారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులను నాణ్యమైన సామాగ్రి వాడుతూ చేపట్టాలని, 10 కాలాల పాటు మనం నిర్మించిన ఇండ్లు మనకు ఉపయోగపడాలని, ఇంటి నిర్మాణానికి అవసరమైన సిమెంట్, స్టీల్, ఇటుకలు వంటి సామాగ్రి ధరలు పెరుగకుండా మండల స్థాయిలో అధికారులు నియంత్రించాలని డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబు, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా గిరిజన సంక్షేమ అధికారిణి ఎన్. విజయలక్ష్మి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు



ప్రతి ఆడబిడ్డకు ఇందిరమ్మ రాజ్యంలో

# ఇళ్ళు వస్తాయి

- ఎవరు నిరుత్సాహ పడొద్దు: మంత్రి పొంగులేటి
- ప్రతీ నియోజకవర్గానికి అదనంగా 1500 బఫర్ లిస్ట్
- రాష్ట్ర రెవిన్యూ, సమాచార,గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి





**కొత్తగూడెం జులై 6 నవభూమి ప్రతినిధి:** తొలిఏకాదశి రోజున ఆడబిడ్డలకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు ఇవ్వడం శుభపరిణామని, ఇందిరమ్మ ఇండ్లు ఈ విడతలో రాలేదు అని ఏ ఆడబిడ్డ నిరుత్సాహ పడొద్దు, రాబోయే విడతల్లో మిగిలిన వారందరికీ ఇస్తాం, గత ప్రభుత్వం మాదిరిగా ఊహాజనికమైన మాటలు ఈ ప్రభుత్వం చెప్పదు, అల్లుడు వస్తే ఎక్కడ ఉంటాడు, కొడుకు ఎక్కడుంటాడని మాయ మాటలు చెప్పి గతంలో దొర పదేళ్లు పాలించారని రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం కొత్తగూడెం క్లబ్ లో లక్ష్మీదేవిపల్లి, సుజాత నగర్, పాల్వంచ, చుంచుపల్లి మండలాలకు చెందిన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను, ఎస్ ఆర్ టి, మాయాబజార్ నిర్వాసితులకు ఇండ్ల స్థలాల పట్టాలను అందిజేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ

ప్రజల దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర పూర్తి చేసుకుందన్నారు. మొదటి విడతలో రాష్ట్ర వ్యాప్తంగా 4.50లక్షల ఇల్లు ఇచ్చామని, ఇందులో రెండున్నర లక్షల ఇండ్ల నిర్మాణం వడివడిగా నిర్మాణం జరుగుతున్నాయన్నారు. భవిష్యత్తులో ఇందిరమ్మ ఇండ్లు లేని గ్రామం ఉండదన్నారు.

ప్రతీ సోమవారం ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు వారి వారి అకౌంట్లలో డబ్బులు జమ అవుతాయన్నారు. ఎవరికి ఒక రూపాయి ఏ రూపంలోనూ ఆడబిడ్డలు ఇవ్వాల్సిన అవసరం లేదని వివరించారు. మొత్తం ఐదు లక్షలు వారి వారి ఖాతాల్లోని జమ చేస్తామన్నారు.

**ప్రతి నియోజకవర్గానికి 1500 ఇందిరమ్మ ఇళ్ల బఫర్ లిస్ట్**

ప్రతి నియోజకవర్గం లో బఫర్ లిస్ట్ కింద మరో 1500 ఇళ్ళు ఇస్తున్నట్లు మంత్రి పొంగులేటి ప్రకటించారు.దీనికి సంబంధించిన జాబితా సిద్ధం చేయాలని కలెక్టర్ ను ఆదేశించారు.గత ప్రభుత్వం హయాంలో ఊహజనిత బొమ్మలు పత్రికల్లో వేయించి, ప్రచారం చేసుకున్నారన్నారు. కానీ ఇళ్ళు ఇవ్వాలన్న ఇంగిత జ్ఞానం గత పాలకులకు లేకుండా పోయిందన్నారు. మహిళలకు ఉచిత బస్సు,రూ. 500 కే వంట గ్యాస్, రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం, రేషన్ కార్డుల పంపిణీ, రూ.10లక్షలకు రాజీవ్ ఆరోగ్య శ్రీ పెంపు,అన్న మాట విధంగా రైతును రాజును చేయాలనే లక్ష్యంతో పది నెలల్లో రూ.21వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేశామన్నారు. నాలుగు రోజుల క్రితం రైతు భరోసా టింగ్ టింగ్ అంటూ తొమ్మిది వేల కోట్ల రూపాయలు అర్హులైన ప్రతీ రైతు సోదరుడి ఖాతాలో వేశామన్నారు. రాష్ట్ర ప్రజల,రైతుల సౌకర్యాలను ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వం కేంద్రానికి తాకట్టు పెట్టింది. గోదావరి నీటిని పెన్నా బేసిన్ కు తీసుకెళ్లే కార్యక్రమాకి శ్రీకారం చుట్టింది, ఆనాటి ప్రభుత్వం లోనే అని గుర్తు చేస్తారు. అక్కడ చేపల పులుసు తిని వచ్చి,అదంతా ఇందిరమ్మ ప్రభుత్వం మపై వేయాలని చూస్తున్నారు. ఆ నాటి కాంగ్రెస్ ప్రభుత్వం లోనే స్వర్గీయ వైఎస్సార్ హయాంలో శ్రీకారం చుట్టారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక, చేవెళ్లకు రావలసి నీటిని పక్క రాష్ట్రానికి నష్టం చేశారని విమర్శించారు. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కేంద్రం ద్రుష్టి కి తీసుకెళ్ళారన్నారు.

తెలంగాణ రైతు ప్రయోజనాలు తమ ప్రభుత్వానికి ముఖ్యమని, తెలంగాణ వాటా ఒక చుక్క నీటిని కూడా వదులుకోబోమని పొంగులేటి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని బిఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారన్నారు. తాము చేస్తున్న మంచిని తట్టుకోలేక పోతున్నారు. విషం చిమ్ముతున్నారన్నారు. ఇప్పటికి రెండు సార్లు ఆ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గుండు సున్నానే అని జోస్యం చెప్పారు.

## టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శులకు సన్మానం



**తిరుమలాయపాలెం నవభూమి జూలై 06-** ఖమ్మం నగరంలోని టీఎన్జీవో ఎస్ ఫంక్షన్ హాల్ లో జరిగిన యూనియన్ కార్యవర్గ సమావేశంలో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాస్ కార్యదర్శి కొణిదల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా నుండి కేంద్ర సంఘం లోకి రాష్ట్ర కార్యదర్శిగా నియమించబడిన జెడ్.ఎస్ జైపాల్ జయకుమార్ జి బాలకృష్ణ లకు సన్మానం చేశారు ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు గుంటుపల్లి శ్రీనివాస్ కొణిదెల శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యలపై రాష్ట్రస్థాయిలో ఖమ్మం జిల్లా నుండి ఇద్దరు ఎంపిక కావడం సంతోషకరమన్నారూ. ఉద్యోగుల సమస్యల పట్ల అంకితభావం ఓపిక పోరాడే తత్వం కలిగిన ఇరువురు సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో ఆయుష్ ఫార్మసిస్ట్ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ ప్రకాష్ ఎం శ్రీనివాస్ ఎన్ శ్రీకాంత్ ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

## మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.3 వేల ఆర్థిక సహాయం



**మణుగూరు జూలై 6 నవభూమి ప్రతినిధి:** మేము సైతం మిత్ర మండలి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత సేవా కార్యక్రమాల్లో భాగంగా మణుగూరు మండలం లంక మల్లారం గ్రామం బ్రహ్మంగారి గుట్ట ప్రాంతానికి చెందిన రామంచి వెంకటమ్మ 55 సంవత్సరాలు కాలికి దెబ్బ తగిలి వైద్య ఖర్చులకోసం డబ్బులు లేక ఇబ్బంది పడుతున్నారని తెలిసి మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ స్పందించి ట్రస్ట్ ద్వారా రామంచి వెంకటమ్మ కుటుంబ సభ్యులకు 3000 రూపాయలు వైద్య ఖర్చుల కోసం అందచెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో మేము సైతం మిత్రమండలి చారిటబుల్ ట్రస్ట్ సెక్రటరీ మార్తి శ్రీనివాసరావు, కోశాధికారి రంగా శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు మంగి మల్లికార్జున్ యాదవ్, అంబులెన్స్ డ్రైవర్ ప్రదీప్, ట్రస్ట్ సభ్యులు జగన్ మోహన్, చిందుకూరి రామారావు, తమ్మిశెట్టి వాసు, అమూల్ శ్రీనివాస్, గ్రామ పెద్దలు బొమ్మల వెంకటేశ్వర్లు, కూరగట్ల సారయ్య తదితరులు పాల్గొన్నారు జీవరెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ కొత్త చక్రపాణి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడలలో రాణించాలి

### రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి

**కూకట్‌పల్లి, జూలై 06, (నవభూమి ప్రతినిధి) :** యువత క్రీడలలో రాణించాలని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అందజేసిన క్రీడా సామాగ్రిని ఆదివారం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీలో యూత్ పిల్లలకు క్రీడా సామాగ్రి అందజేశారు. వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు క్రీడలు ఎంతో ముఖ్యమని వారి అవసరాలకు క్రీడా సామాగ్రి ఎమ్మెల్యే ఇవ్వటం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అధ్యక్షులవారు ఎమ్మెల్యే కి ప్రత్యేక అభినందనలు తెలిపారు

# మున్నూరు కాపు మండల అధ్యక్షునిగా కొవ్వూరి





**ఏనుకూరు, నవభూమి, జులై 6:** మున్నూరు కాపు మండల అధ్యక్షునిగా కొవ్వూరు నాగేశ్వరావు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆదివారం మండల అధ్యక్షుడు పిన్ని వెంకట నారాయణ అధ్యక్షత న ఏనుకూర్ మండల కేంద్రం లోని సాయి ఠాగూర్ పంక్షన్ హాలులో మండల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతన కమిటీ ని ఎన్నుకున్నారు.మండల అధ్యక్షుడు గా కొవ్వూరు నాగేశ్వరరావు ఉపాధ్యక్షుడు గా గిద్దగిరి వెంకట సత్యనారాయణ ప్రధాన కార్యదర్శి గా ఆది నర్సింహారావులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వంలో మున్నూరు కాపులకు తగిన ప్రాధాన్యత కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ మంత్రివర్గ ములో మున్నూరుకాపులకు ఒక్క మంత్రి పదవి కూడా ఇవ్వకుండా మున్నూరుకాపు లను మోసం చేసిందని ఆయన అన్నారు. మున్నూరుకాపు లకు గత ప్రభుత్వం లో కేటాయించిన భూమిలో మున్నూరుకాపు భవనం నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని ఆయన కోరారు. మున్నూరుకాపు లంతా ఐక్యం గా ఉండి మన హక్కుల సాధనకై పోరాడాలని ఆయన తెలిపారు.కాపులు అంటేనే కాపు కాసేవారని మున్నూరుకాపు లు ఎల్లప్పుడూ దేశానికి కాపు కాస్తూ సమాజ సేవలో ముందుండాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మున్నూరుకాపు సంగం సీనియర్ నాయకులు ఆవుల నర్సయ్య ఇండ్ల కృష్ణయ్య, పాశం వెంకటేశ్వరరావు, ముదిగొండ నాగేశ్వరరావు, కనిశెట్టి వెంకన్న, కూరాకుల రమేష్,యాసా చందరావు,పోతుల సైదులు, సురేష్ మారేపల్లి, నరేంద్ర బాబు, నారపరాజు రాంబాబు, నర్సింహారావు, పొట్లంపల్లి శ్రీనివాస్ రావు,భూపతి వెంకటేష్,ఇల్లూరి రాంబాబు, ఇండ్ల వెంకటేశ్వర్లు,బండారు నర్సింహారావు,అప్పారావు వారణాసి నాగేశ్వరరావు, కృష్ణారావు,గోపి,రమేష్ తదితరులు పాల్గొన్నారు.


# బాధలో ఉన్న వారిని ఆదుకోవడమే పిఎస్ఆర్ ట్రస్ట్ లక్ష్యం

- మృతి చెందిన కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేత
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నేత నరేష్ రెడ్డి



**తిరుమలయపాలెం నవభూమి జూలై 06-** ఆపదలో ఉన్న వారిని అక్కున చేర్చుకొని వారికి సహాయం చేయడమే పిఎస్ఆర్ ట్రస్టు లక్ష్యమని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు రామ సహాయం నరేష్ రెడ్డి అన్నారు ఆదివారం సుబ్లేడు గ్రామంలో వివిధ కారణాలతో మృతి చెందిన కుటుంబ సభ్యులను ఓదార్చి రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రతి కుటుంబానికి ఇచ్చే ఆర్థిక సహాయం పదివేల రూపాయలు నరేష్ రెడ్డి చేతుల మీదుగా కుటుంబ సభ్యులకు అందజేశారు చారి అరవింద్ రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు అందజేశారు పానుగంటి లక్ష్మయ్య గుండెపోటుతో మృతి చెందగా వారి కుటుంబానికి పదివేల రూపాయలు అందజేశారు కొండ రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులకు పదివేల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా నరేష్ రెడ్డి కుటుంబ సభ్యుల ఉద్దేశించి మాట్లాడుతూ రాష్ట్రమంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మీ కుటుంబ సభ్యులందరినీ అన్ని విధాలుగా ఆదుకుంటానని తెలిపారని చెప్పారు ఏ ఒక్కరూ అధైర్య పడవద్దు అని వారికి మనోధర్యాన్ని కల్పించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వార్డు మెంబర్ గుంజ ఎలమంద గంట సైదులు, బండారి వెంకటేశ్వర్లు రవికాంత్ రెడ్డి సుమన్ రెడ్డి కందసిరి నవీన్ కన్నయ్య కరుణాకర్ చారి మల్సూర్ తదితరులు పాల్గొన్నారు

# నేరేడ్‌మెట్‌లోని శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయ కమిటీ నూతన చైర్మన్‌గా జిఎం రమేష్ నియామాకం









**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** నేరేడ్మెట్ ప్రధాన రోడ్డులో ఉన్న చారిత్రాత్మకమైన శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయ నూతన చైర్మన్ గా జిఎం రమేష్ నియమితులయ్యారు. ఆయనతోపాటు ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గా ఏ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సామల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా గంగాధరి కృష్ణ , కార్యదర్శిగా కొత్తింటి అశోక్ , సహాయ కార్యదర్శిగా బీవీ మనోజ్ , సీనియర్ అడ్వైజర్ గా ఎల్ విజయ్ కుమార్ లను నియమిస్తూ ఆలయ కమిటీ తీర్మానం చేసింది. ఆదివారం ఆలయంలో అధ్యక్షులు బి ఎం రాజారామ్ అధ్యక్షతన జరిగిన కమిటీ సమావేశంలో సభ్యుల హర్షధ్వనుల మధ్య ఏడుగురు కొత్తవారిని నియమించారు. అనంతరం నూతనంగా నియమితులైన వారి చేత ఆలయ అధ్యక్షులు బి ఎం రాజారామ్, ప్రధాన కార్యదర్శి గంగాధరి రాజు లు పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఆలయ కమిటీ చైర్మన్ గా నియమితులైన జి యం రమేష్ మాట్లాడుతూ ఆలయం ఏర్పడి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా రాజగోపురం నిర్మాణం పూర్తి చేసి పీఠాధిపతుల తో ఘనంగా ప్రారంభోత్సవం చేశామని అన్నారు. అయితే ఆలయంలో ( ఆధునీకరణ ) పనులు రెన్యూవేషన్ చేసి ఆలయంలో ఉన్న 18 స్తంభాలకు ( పిల్లర్లు ) కు దేశంలో ఉన్న అష్టాదశ శక్తి పీఠం లకు సంబంధించిన అమ్మ వార్ల విగ్రహాలను ఇక్కడి స్తంభాలపై ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని శ్రావణమాసంలో చేపడుతామని అన్నారు. అలాగే శ్రీ శివపార్వతుల కళ్యాణ మండపాన్ని కూడా పెద్ద ఎత్తున నిర్మించాలని సంకల్పించి నట్లు జిఎం రమేష్ పేర్కొన్నారు.

# విజయవంతంగా ఏఐఎస్ఎఫ్ 4వ జిల్లా మహాసభ

### జిల్లా అధ్యక్షుడిగా ఎస్కే షాహిద్




గుండాల జూలై 6 నవభూమి: పాల్వంచ వేదికగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 4వ జిల్లా మహాసభ ఈ ఏర్పాటు చెయ్యడం జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా ఎస్కే షాహిద్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్ మాట్లాడుతూ బకాయి ఉపకారవేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ విద్యకు దూరంచేస్తోందని, ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థుల ను గెంటివేసే పరిస్థితులకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిందని విమర్శించా రు. ప్రధానమైన ఉపకారవేతనాల సమస్యతోపాటు ఇతర తొమ్మిది అంశాలపై మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించిందని, ఈ తీర్మానాల అమలు, సాధనకోసం జిల్లా వ్యాపితంగా మిలిటెంట్ ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రధానంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు, సంక్షేమ హాస్టళ్ళ, వసతిగృహాల్లో మౌలిక వసతులు, ప్రభుత్వ విద్య సంస్థల బలోపేతం, ఖాళీల భర్తీ, సొంత నూతన భవనాలు, ప్రైవేట విశ్వవిద్యాలను అనుమతుల రద్దు, కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ చేపట్టబోయే ఉద్యామాలు విద్యార్థులు సహకరించాలని కోరారు.

# సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన మంత్రి పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి



పాల్వంచ జూలై 6 నవభూమి ప్రతినిధి: ఇటీవల మరణించిన పాల్వంచ సీనియర్ కాంగ్రెస్ నాయకులు పైడిపల్లి మనోహర్ రావు కుటుంబ సభ్యులను రాష్ట్ర రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి లు పరామర్శించారు. ఆదివారం గట్టాయిగూడెం లోని మనోహర్ నివాసంలో చిత్రపటానికి పొంగులేటి, రఘురాం రెడ్డి లు నివాళులర్పించారు. ఆయన సతీమణి జయలక్ష్మి, కుమారుడు పాల్వంచ పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్ లను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐ డి సి చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, మాజీ జడ్పిటిసి ఎర్రం శెట్టి ముత్తయ్య, పొంగులేటి క్యాంపు కార్యాలయం ఇన్చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి, పిసిసి కార్యదర్శి నాగ సీతారాములు, డిసిసిబి డైరెక్టర్ బొర్రా రాజశేఖర్, పాల్వంచ మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, తూము చౌదరి, కందుకూరి రాము, ఉండేటి శాంతి వర్ధన్, వై వెంకటేశ్వర్లు, పులి సత్యనారాయణ, కాపర్తి వెంకటాచారి, చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, కాపా శ్రీను, చింతా నాగరాజు, వాసుమల్ల సుందర్ రావు, డాక్టర్ పృధ్వి, జగన్నాథం అజిత్,రమేష్, వీరబాబు పాల్గొన్నారు

# గిరి బిడ్డల విద్యా ప్రగతికి ఉద్దీపకం బుక్స్ సక్సెస్

- రెండో విడత బుక్స్ రిలీజ్
- పిఓ రాహుల్‌పై ప్రశంసల జల్లు





భద్రాచలం జూలై 6 నవభూమి ప్రతినిధి: భద్రాచలం ఐటీడీఏ పిఓ రాహుల్ ది మాస్టర్ మైండ్ అనే చెప్పవచ్చు. గిరిజన ప్రాథమిక విద్యపై ఆయన స్ట్రాంగ్ ఫోకస్ పెట్టారు. ఈ దశలోనే సరైన పునాదులు పడాలని సమాలోచనలు జరిపారు. తత్ఫలితమే నూతన పుస్తకాల ఆవిష్కరణ. తొలి దశలో ప్రవేశపెట్టిన ఉద్దీపకం పుస్తకాలు భారీ సక్సెస్ అవ్వటంతో రెండవ దశ పుస్తకాలు రెడీ చేసి రిలీజ్ చేశారు. ఆదివారం నాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనలో ఉన్న తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, అంతకు ముందు రోజు గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ శరత్ తో కలిసి హైదరాబాదులో ఉద్దీపకం -2 బుక్స్ విడుదల చేశారు. ఇవి ఇక పిల్లలకు అందుబాటులోకి రానున్నాయి.

**ఉద్దీపకం పుస్తకాలు సక్సెస్**

భద్రాచలం ఐటీడీఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలల్లో ప్రాథమిక స్థాయిలో గిరిజన బాలబాలికల ఉజ్వల భవిష్యత్తుకు భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఐఏఎస్ ఇదివరకే ఉద్దీపకం-1 వర్క్ బుక్కులను అందుబాటులోకి తెచ్చిన విషయం తెలిసిందే.గిరిజన విద్యాసంస్థల్లో ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెట్టిన నేపథ్యంలో పిల్లలు చదువులో వెనుకబడి పోకుండా ఉండేందుకు పిఓ భారీగా కసరత్తులు చేశారు. కాస్త కష్టతరంగా ఉండే ఇంగ్లీషు, గణితంపై గిరిజన పిల్లలు పట్టు సాధించేందుకు 3,4,5 తరగతుల పిల్లలకు నిష్ణాతులైన ఉపాధ్యాయులచే ఉద్దీపకం పేరున పుస్తకాలను తయారు చేయించారు. వీటిని అందుబాటులోకి తీసుకురావడంతో గిరిజన పిల్లలు ఆయా సబ్జెక్టులో చక్కగా రాణిస్తున్నారు. పునాది స్థాయిలోనే గట్టి విద్యను గిరిజన పిల్లలకు అందజేస్తున్నారు. కూడికలు,తీసివేతలు, గుణకారాలు, భాగాహారాలు తదితర వాటిని సులువుగా నేర్పిస్తున్నారు. పిల్లలు కూడా ఆయా సబ్జెక్టుల్లో పట్టు సాధిస్తున్నారు. ఇంగ్లీష్ భాషపై కూడా నైపుణ్యాలను పెంపొందించుకుంటున్నారు. ఈ క్రమంలో ఈ ప్రయోగం సక్సెస్ కావడంతో ఈ సంవత్సరం ఒకటవ తరగతి నుండి ఏడవ తరగతి వరకు చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థులకు,

ఐటీడీఏ పీవో రాహుల్ ఉద్దీపకం -2 బుక్స్ కూడా రూపొందించి వాటిని పిల్లలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇది గిరి బిడ్డలకు ఎంతగానో ఉపకరించనున్నాయి. భద్రాచలం ఐటీడీఏ పరిధిలో గిరిజన విద్యా సంస్థల్లో ఇప్పటికే కెరీర్ గైడెన్స్ ప్రోగ్రామును రూపొందించి అమలు చేసి రాష్ట్రవ్యాప్తంగా విద్యాసంస్థల్లో అమలుకు ఆదర్శంగా నిలిచిన భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్ ఉద్దీపకం పుస్తకాల ప్రయోగంలో కూడా భారీ సక్సెస్ సాధించారని చెప్పవచ్చు. గిరిజన సంక్షేమ శాఖ అధికారులు పిఓ రాహుల్ నూతన పుస్తకాల రూపకల్పన పట్ల తీసుకున్న చర్యలను ప్రశంసిస్తున్నారు.

# ఎమ్మార్పీఎస్ చర్ల మండలం అధ్యక్షులుగా మచ్చ రాజా





చర్ల జూలై 6 నవభూమి ప్రతినిధి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని శ్రీనివాస కళ్యాణ మండపం నందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ అనుబంధ సంఘాల మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా ఎమ్మార్పీ సీనియర్ నాయకులు కూరపాటి వీర్రాజుమాదిగ అధ్యక్షత వహించగా ఎంఎస్పి ఎమ్మార్పీఎస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ ములకలపల్లి రవి మాదిగ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో గత 30 సంవత్సరాలుగా మాదిగ మది గొప్ప కులాల హక్కుల సాధన కోసం పోరాటం చేస్తూనే అణగారిన కులాల హక్కుల సాధన కోసం వాళ్లకు, వికలాంగులు వృద్ధులు వితంతు పెన్షన్ల పెంపు కోసం, ఆరోగ్యశ్రీ సాధన కోసం, బియ్యం కోట పెంపు కోసం, సమాజంలో పేదల హక్కుల కోసం పోరాటం చేసినటువంటి ఉద్యమం ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని అన్నారు. గౌరవ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం మాదిగలతో పాటు అణగారిన కులాల ఆత్మగౌరవం హక్కులు సమాన అవకాశాల కోసమేనని గుర్తు చేశారు. ఆదివారం ప్రతి పేద కుటుంబానికి అందుతున్నాయి అన్న వైద్యం కార్పొరేట్ హాస్పిటల్లో దక్కుతుందన్న అది ఎమ్మార్పీఎస్ ఉద్యమ ఫలితమే అని అన్నారు. ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీ ఎన్నిక చేయడం జరిగిందని తెలిపారు. అధ్యక్షులుగా మచ్చ రాజా మాదిగ, వర్కింగ్ ప్రెసిడెంట్ చెన్నం రామ్మూర్తి మాదిగ, ప్రధాన కార్యదర్శి పూసం ముత్యాలరావు అధికార ప్రతినిధి కొప్పుల రాంబాబు మాదిగ, ఉపాధ్యక్షులుగా వేల్పుల రామారావు, ప్రచార కార్యదర్శి బోయిళ్ళ ప్రవీణ్ కుసం సత్యనారాయణ కార్యవర్గ సభ్యులు మచ్చ బుజ్జిబాబు గుద్దేటి నాగరాజు సూదుల వెంకటేశ్వర్లు చిప్పనపల్లి శ్రీను వారికిల్ల రమణయ్య అలవాల చంద్రయ్య మరియు సీనియర్ నాయకులు పూసం సోమరాజు అదేవిధంగా వికలాంగుల హక్కుల పోరాట సమితి విహెచ్పిఎస్ మండల కమిటీని ఎన్నిక చేయడం జరిగింది.తదితరులను ఎన్నిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఆర్పిఎస్ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు పంగి రమణయ్య మాదిగ, అలవాల రాజా పెరియార్, ఎంఎంఎస్ జిల్లా అధ్యక్షురాలు మేకల లత, మచ్చ వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు ఆధ్వర్యంలో బియ్యం అందజేత



బూర్గంపాడు జూలై 6 నవభూమి: బూర్గంపాడు మండల పరిధిలోని కృష్ణ సాగర్ గ్రామానికి చెందిన కొమరం రాముడు తల్లి కొమరం ఆదెమ్మ ఇటీవల మృతి చెందారు. విషయాన్ని తెలుసుకున్న పిల్లి రవివర్మ కొమరం రాముడు కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చి ఆదివారం నాడు మాల మహానాడు పినపాక నియోజకవర్గ ఇన్చార్జ్, పిల్లి రవివర్మ, ఆధ్వర్యంలో నివాసానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు 75 కేజీల బియ్యం బ్యాగులను తమ వంతు సహాయాన్ని అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా మాల మహానాడు పిల్లి రవివర్మ మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి సహకరించిన గద్దల గౌతమ్, గుగులోత్ మధు వర్మ, ఎస్.కె ఫయాజ్, పెరుమళ్ళ సురేష్, బి ర స్ మాజీ వార్డ్ నెంబర్ ఉసిల్ల రాజేష్, బత్తుల రమేష్, కాప్షల్ల రవిబాబు, గొర్రె ముచ్చు శ్రీకాంత్ ల సహకారంతో బియ్యంను అందజేశామని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. తనకు సహకరించి ముందుండి నడిపిస్తున్న ప్రతి ఒక్కరికి స్నేహితులకు శ్రేయోభిలాషులకు కృతజ్ఞతలు పిల్లి రవి వర్మ తెలియజేశారు

## రాయిండ్ల వీరస్వామి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**తిరుమలయపాలెం నవభూమి జూలై 06-** పిండిప్రోలు గ్రామంలో మన గౌడ సంఘానికి దాదాపు సుమారుగా 20 సంవత్సరాలుగా షేక్ సింధు గా సేవలు అందించిన రాయిండ్ల. వీరస్వామి ఆదివారం అనారోగ్యంతో మరణించాడు. అది తెలుసుకున్న గౌడ్ సంఘం వారు అందరూ ఆయనకు దహన ఖర్చులకు 10000/ పదివేల రూపాయలు వారి కుటుంబానికి అందించారు .ఈ యొక్క కార్యక్రమంలో చావగాని . ఉపేందర్, చామకూరి. వీరభద్రం, చామకూరి. రాజు చామకూరి. శ్రీనివాస్, పరికపల్లి బుచ్చి రాములు, ఊడుగుల. బిక్షం, పరిక పల్లి.చంద్రశేఖర్, నా తి .వెంకయ్య, పరిక పల్లి. సైదులు, చామకూరి. రమేష్, పరిక పల్లి. తిరుమలీ అందరూ వారికి, వారి కుటుంబానికి గౌడ సంఘం తరఫున ప్రగాఢ సానుభూతి తెలియజేసారు

## విజయవంతంగా ఏఐఎస్ఎఫ్ 4వ జిల్లా మహాసభ

### జిల్లా అధ్యక్షుడిగా ఎస్కే షాహిద్



**గుండాల జులై 6 నవభూమి:** పాల్వంచ వేదికగా అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ 4వ జిల్లా మహాసభ ఈ ఏర్పాటు చెయ్యడం జరిగింది. జిల్లా అధ్యక్షుడిగా ఎస్కే షాహిద్‌ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సంధర్భంగా నూతనంగా ఎన్నికైన జిల్లా అధ్యక్షులు ఎస్కే షాహిద్ మాట్లాడుతూ బకాయి ఉపకారవేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తూ విద్యకు దూరంచేస్తోందని, ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు విద్యార్థులను గెంటివేసే పరిస్థితులకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందని విమర్శించారు. ప్రధానమైన ఉపకారవేతనాల సమస్యతోపాటు ఇతర తొమ్మిది అంశాలపై మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించిందని, ఈ తీర్మానాల అమలు, సాధనకోసం జిల్లా వ్యాపితంగా మిలిటెంట్ ఉద్యమాలు చేపడతామని స్పష్టం చేశారు. ప్రధానంగా భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ యాక్ట్ అమలు, సంక్షేమ హాస్టళ్లు, వసతిగృహాల్లో మౌలిక వసతులు, ప్రభుత్వ విద్య సంస్థల బలోపేతం, ఖాళీల భర్తీ, సొంత నూతన భవనాలు, ప్రైవేటు విశ్వవిద్యాలను అనుమతుల రద్దు, కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని తెలిపారు. ఏఐఎస్ఎఫ్ చేపట్టబోయే ఉద్యామాలు విద్యార్థులు సహకరించాలని కోరారు.

## ఎర్రుపాలెంలో ఘనంగా పీర్ల ఊరేగింపు

**ఎర్రుపాలెం, నవభూమి, జూలై 6:** మండల కేంద్రంలో ముస్లింలు సోదరులు మొహరం పండుగనుఆదివారంభక్తిశ్రద్ధలతోఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మత పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా పీరీల ఊరేగింపు కార్యక్రమాన్ని గ్రామంలో నిర్వహించారు. ముస్లింసోదరులకు స్నేహితులు, శ్రేయోభి లాషులు,వివిధ పార్టీల నాయకులు మొహరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లింమతపెద్దలుమౌల్సా, ఇస్మాయిల్, షంషుద్దీన్, మైసూర్, పీరా తదితర ముస్లిం సోదరులు పాల్గొన్నారు



# బడుగు బలహీన వర్గాల శ్రేయస్సు కోసం

- నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి జగ్జీవన్ రామ్
- రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



**పాల్వంచ జులై 6 నవభూమి ప్రతినిది:** పేద బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహోన్నత వ్యక్తి బాబూ జగ్జీవన్ రామ్ అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ప్రముఖ స్వతంత్ర సమర యోధుడు, మాజీ ఉప ప్రధాని, దివంగత బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఆదివారం పాల్వంచ అయ్యప్ప నగర్ లోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జగ్జీవన్ రామ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అనగారిన వర్గాల సంక్షేమం కోసం అలుపెరగని కృషి చేశారన్నారు. జగ్జీవన్ రామ్ ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ కార్యకర్తలు పేద ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ నాయకులు కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి కుమార్ ల ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు ఎస్వీఆర్కే ఆచార్యులు, వై వెంకటేశ్వర్లు, కాపర్తి వెంకటాచారి, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, కాపా శ్రీను, వాసు మల్ల సుందర్రావు, సందు ప్రభాకర్, ధర్మసోత్ ఉపేందర్, దాసరి యాకయ్య, మాలోత్ కోటి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# తాలిపేరు ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాలువలను పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ





**చర్ల జులై 6 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల రైతుల సమస్యలపై తాలిపేరు ప్రాజెక్ట్ కుడి కాలవ, ఎడమ కాలవలను పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్ మానెం రామకృష్ణ సాగి, శ్రీనివాసరాజు, ప్రాజెక్ట్ ఎడమ కాలవకు బోటు గుడెం దగ్గర రెండు చోట్ల గండి కొట్టింది. వర్షాకాలంలో బారి వర్షాలు ఉండడం చేత ప్రాజక్ట్ లో నీటి విడుదల చేస్తే కొట్టుకు పోయి నీరు మొత్తం కిందకు వెళ్లే అవకాశం లేదు. దీని వలన రైతుల నష్టపోతారు. డీఈ దీర్ఘకాలికగా పని చేస్తు అవినీతికి అలవాటు పడి ప్రాజక్ట్ కాలువలను పట్టించుకోక పోవడంతో అస్తవ్యస్తంగా తయారయ్యాయి. రైతుల పట్ల, కాలవల పట్ల ద్వంద వైఖరి చూపిస్తున్న డీఈ ని వెంటనే బదిలీ చేయాలని డివిజన్ నాయకులు డిమాండ్ చేశారు. డీఈ వెంటనే ఈ కాలవపై ఉన్న గండ్లలను పరిశీలించి మరమ్మత్తులు చేయించాలని, కింది ప్రాంతంలో ఉన్న రైతులకి నీరు సకాలంలో అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని, ఈ సమస్య పరిష్కారానికి వారం రోజులలో చర్యలు తీసుకొని ఎడల బిఆర్ పార్టీ ఉద్యమం చేపడతామని డివిజన్ నాయకులు రావులపల్లి రాంప్రసాద్, మానెం రామకృష్ణ హెచ్చరించారు. అధికారుల నిర్లక్ష్యం అవినీతి వలన ఈ ప్రాంత రైతులు నష్ట పోతున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ దొడ్డి తాతారావు, కో కన్వీనర్ అయినవోలు పవన్ కుమార్, నాతాని రాము, మాజీ ఎంపీటీసీ చంటి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కొంబతిని రాము, మండల యూత్ అధ్యక్షులు అంబోజి సతీష్,నాయకులు తడికల బుల్లిఅబ్బాయి, సిద్ది.సంతోష్, మాజీ సర్పంచ్ కమల అనేకమంది రైతులు పాల్గొన్నారు.

# అశ్వాపురంలో శ్రీవెంకటేశ్వర ఆగ్రోస్ అండ్ ఎలక్ట్రికల్ వర్క్స్

- సేల్స్ అండ్ సర్వీస్‌ని ప్రారంభించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు
- ముఖ్య అతిథిగా హాజరైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదే కేశవ రెడ్డి



**అశ్వాపురం జూలై 6 నవభూమి:** అశ్వాపురం మండలం ఎస్కెటి ఫంక్షన్ హాల్ పక్కన శ్రీ వెంకటేశ్వర ఆగ్రోస్ అండ్ ఎలక్ట్రికల్ వర్క్స్ సేల్స్ అండ్ సర్వీస్ ని ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి షాపు యజమాని మారం సంపత్ వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసిన అశ్వాపురం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా షాపు యజమాని మాట్లాడుతూ మండలంలో అతి తక్కువ ధరలకు రైతులకు, వినియోగదారులకు అగ్రికల్చర్ స్పేర్ పార్ట్స్, ఏసీలు, ఫ్రిజ్లులు, తక్కువ ధరలకు లభిస్తాయని మండల ప్రజలు యొక్క అవకాశాన్ని వినియోగించుకోగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య, సీనియర్ నాయకులు గాదే కేశవరెడ్డి, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్స్ గొల్లపల్లి నరేష్ కుమార్, వేముల విజయ్, బొల్లం ఐలయ్య, కన్నబోయిన నాగరాజు,కుంజ జాను, కోలా శశికాంత్, మారం నాగేశ్వరరావు, సాంబిరెడ్డి, గుండ్ల వెంకన్న, మారం మల్లికార్జునరావు, అరుణాచారి, వాసు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## డిజిటల్ అరెస్టు పేరుతో.. వృద్ధుడికి రూ.53 లక్షల కుచ్చుటోపీ

**హైదరాబాద్-నవభూమి;** 77 ఏళ్ల ఓ వృద్ధుడిని డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరించిన సైబర్ నేరగాళ్ల ముఠా.. రూ.53 లక్షలను కొల్లగొట్టిన ఉదంతమిది. అమీర్‌పేట్‌కు చెందిన బాధితుడికి.. సైబర్ నేరగాళ్ల నుంచి వీడియోకాల్ వచ్చింది. అవతలి వ్యక్తి తనను తాను ఢిల్లీ డీసీపీ రాజ్‌వీర్‌కుమార్‌గా పరిచయం చేసుకున్నాడు. “మీపై ఢిల్లీలో మనీల్యాండరింగ్ కేసు నమోదైంది. మీ ఆధార్‌కార్డు, బ్యాంకు ఖాతాల ద్వారా ఆర్థిక మోసాలకు పాల్పడుతున్నట్లు నిర్ధారించాం.మీపై అరెస్టు వారెంట్ ఇష్యూ అయ్యింది” అని భయపెట్టాడు. బాధితుడి బ్యాంకు ఖాతాల్లో ఉన్న నగదును ఆర్బీఐ ఖాతాకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు.

# రోజుకు 10 గంటల పని ఉత్తర్వులను రద్దు చేయాలి

## మైనారిటీ జిల్లా అధ్యక్షుడు ఎండీ. యాకుబ్ పాషా



**పాల్వంచ జులై 6 నవభూమి ప్రతినిది:** కార్మిక శాఖ పర్యవేక్షణలో ఉండే సంస్థల్లో పని చేసే కార్మికుల పని గంటలను 8 నుంచి 10 గంటలకు పెంచే విధంగా జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే రద్దు చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఇక్కడ నిర్వహించిన ఓ కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ శ్రమ శక్తితోటి కార్పొరేట్లకు అధిక లాభాలను కట్టబెట్టాలనే ఉద్దేశంతో ఒక పక్క మోడీ సర్కార్ 4 లేబర్ కోడ్లను తెస్తున్న నేపథ్యంలో దీన్ని వ్యతిరేకిస్తూ ఈనెల 9 న యావత్ కార్మిక లోకం సమ్మెకు సిద్ధమవుతుంటే, మరో పక్క రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం మోడీ అడుగుజాడల్లో నడుస్తూ శనివారం కార్మిక శాఖ తీసుకొచ్చిన జీవోతో 10 గంటలు పెంచడం దారుణమన్నారు. కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేకత విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 9వ తేదీన జరిగే సమ్మెలో కాంగ్రెస్ పార్టీ అనుబంధ కార్మిక సంఘం అయిన ఐఎన్ టీయూసీ సైతం పాల్గొంటుంటే, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం దీనికి భిన్నంగా వ్యవహరించి,10 గంటలు పెంచడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. కార్మికుల అండ కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉండాలంటే రాష్ట్ర ప్రభుత్వం జీవో నెంబర్ 282 ను తక్షణమే రద్దు చేయాలని పేర్కొన్నారు.

# నేడు కొత్తగూడెం కలెక్టరేట్‌లో ప్రజావాణి



**కొత్తగూడెం జులై 6 నవభూమి ప్రతినిధి:** సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాల పై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఏయస్‌జే ఆధ్వర్యంలో మొహర్రం షర్బతు పంపిణీ

**కొత్తగూడెం జులై 6 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం పట్టణంలోని జామియ మసీద్ లో అహలే సున్నత్వల్ జామాత్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మొహర్రం పదవ రోజు, ఇమామ్ హుస్సైన్ షాహదత్ ను పురస్కరించుకుని షర్బత్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు షేక్ కరీం ఖాద్రీ ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్యక్రమన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మానవ హక్కుల పరిరక్షణ కోసం కర్బలా మైదానంలో జరిగిన భీకర యుద్ధం లో మహమ్మద్ ప్రవక్త మనమడు హజ్రత్ ఇమాం హుస్సేన్,వారి సైన్యం 72 మంది వీర మరణం పొందిన రోజు కావున వారి త్యాగాలను ను స్మరించుకుంటు ఈ కార్యక్రమం నిర్వహించినట్టు తెలిపారు. అనంతరం మౌలానా నయ్యర్ ఆషురా నమాజ్ తో పాటు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అహలే సున్నత్వల్ జామాత్ కమిటీ జిల్లా అధ్యక్షులు షేక్ కరీం ఖాద్రీ, ఉపాధ్యక్షులు మహమ్మద్ గౌస్ మోహినుద్దీన్, ప్రధాన కార్యదర్శి షేక్ యఖుబ్ ఖాద్రీ, కోశాధికారి సయ్యద్ యఖుబ్ ఉద్దీన్, వర్కింగ్ ప్రెసిడెంట్ మహమ్మద్ హుస్సేన్ ఖాన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహమ్మద్ షమీ, మహమ్మద్ షఫీ, ఇమామ్ సాహెబ్ నయ్యర్ మౌలానా, సెక్రటరీ జనరల్స్ మహబూబ్ ఖాద్రీ, అలీం ఉద్దీన్, జిల్లా కమిటీ సభ్యులు మదీన అక్తర్, మహమ్మద్ ఖాజా ఖాన్, ఆసిఫ్, షమ్ము, నీసార్, సలీం, మహమ్మద్ నయిం చిష్తీ, తదితరులు పాల్గొన్నారు



# ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

## ■ సిఐటియు ఆటో యూనియన్ అధ్యక్షుడు పామరు బాలాజి



**చర్ల జూలై 6 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని జూలై 9న జరిగే జాతీయ కార్మిక సమ్మెను మండలంలోని ఆటో కార్మికులందరూ జయప్రదం చేయాలని సిఐటియు శ్రీ గణేష్ ఆటో యూనియన్ మండల అధ్యక్షులు పామరు బాలాజీ పిలుపునిచ్చారు. సమ్మె జయప్రదం కోసం మండల వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చర్లలో జరిగిన సమావేశంలో మాట్లాడారు. జూలై 9 ఆటోల బంద్ జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆటో అడ్డాలకు స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎనిమిది గంటల పని చట్టాన్ని రద్దుచేసి ఇష్టానుసారంగా పనిగంటలు పెంచుకునేందుకు ప్రభుత్వాలకు యాజమాన్యాలకు అవకాశం కల్పించేందుకు కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ జూలై 9న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు. చర్ల మండలంలో సమ్మె జయప్రదం కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా జరిగిన పలు సమావేశాల్లో బాలాజి మాట్లాడారు సుదీర్ఘ పోరాటాలు వందల మంది కార్మిక నాయకుల యొక్క ప్రాణ త్యాగాల ఫలితంగా సాధించుకున్న హక్కులను కేంద్ర మోడీ ప్రభుత్వం రద్దు చేస్తుందని హక్కుల్ని రక్షించుకునేందుకు సమ్మెలో అందరూ పాల్గొనాలని చేశారు. సంఘం పెట్టుకునే హక్కు కనీస వేతనాలు పొందే హక్కు సమస్యలపై ప్రభుత్వాలను యాజమాన్యాలను ప్రశ్నించే హక్కు కూడా లేకుండా కార్మికుల గొంతు నొక్కుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యం.వియాక్టు కు చేసినసవరణలు రద్దుచేయాలి హిందువుల కోసమే పని చేస్తున్నామని గొప్పలు చెప్పే బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్న కార్మికుల్లో అత్యధిక మంది హిందూ కార్మికులే ఉన్నారని వారందరినీ ఆధునిక సమాజంలో బానిసలుగా మార్చేందుకు లేబర్ కోళ్లు తీసుకురావడం హిందువులకు అన్యాయం చేయటం కాదా అని ప్రశ్నించారు. మతం పేరు చెప్పి దేశంలోని ప్రజలను కార్మిక వర్గాన్ని మొక్కలు చేయటం ద్వారా ఒకవైపు ప్రజల పైన మరొకవైపు కార్మిక వర్గం పైన కేంద్ర బిజెపి ప్రభుత్వం తీవ్రస్థాయిలో దాడి చేస్తుందన్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఆటో యూనియన్ మండల కార్యదర్శి ధనసరి సంపత్ నాయకులు అశోక్ కంచర్ల సతీష్, మోతు, విజయ్, నాగరాజు, హరిబాబు, తులసి, సంతు, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారుల వద్ద అక్రమ వసూళ్ల దందా చేసిన వ్యక్తి

- ■ ప్రైవేట్ కాంట్రాక్టర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసి శాఖ పరమైన కఠిన చర్యలు తీసుకుంటాం
- ■ భాధితులకు న్యాయం చేస్తాం: విద్యుత్ ఏడి ఉమారావు



**అశ్వాపురం జులై 6 నవభూమి:** అశ్వాపురం మండలం బాధితులు ఎవరైనా న్యాయం చేయడమే మా శాఖ పరమైన ఉద్దేశ్యం అని వారిని మోసం చేసి వారి దగ్గర డబ్బులు వసూలు చేసిన వ్యక్తిపై క్రిమినల్ కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేస్తామని మణుగూరు ఇంచార్జి ఏ డి ఉమారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అశ్వాపురం మండలంలో గత రెండు రోజులుగా విద్యుత్ శాఖ పై వస్తున్న కథనాలపై మాపై అధికారుల ఆదేశాల మేరకు శనివారం పత్రికా విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగిందని అన్నారు. బాధితుల దగ్గర డబ్బులు వసూలు చేసిన వ్యక్తి మా శాఖ విచారణ లో బేతం రాము అని నిర్ధారణ అయ్యిందన్నారు. మాకు స్పష్టమైన ఆధారాలు ఉన్నాయని మాకు వచ్చిన సమాచారం మేరకు అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకొని క్రిమినల్ కేసు నమోదు చేసి బాధితుల దగ్గర ఎంత డబ్బులు వసూలు చేశారనేది స్పష్టంగా ఆధారాలతో సహా సేకరిస్తామని మా విద్యుత్ శాఖ తరపున వారికి కచ్చితంగా న్యాయం చేస్తామని అన్నారు. అదేవిధంగా ప్రస్తుతం డివిజన్ మొత్తంలో ఆయన పేరు మీద ఉన్న కాంట్రాక్ట్ లను రద్దు చేస్తున్నామని ఇకమీదట ఈ శాఖలో వారి కుటుంబ సభ్యుల మీద కూడా ఎవరి మీద కాంట్రాక్ట్ ఇచ్చే ప్రసక్తే లేదని అన్నారు. ప్రస్తుతం మా దగ్గర ఉన్న ఒక బాధితురాలు రాము ద్వారా జరిగిన అన్యాయాన్ని చెప్పగా వారికి మా అధికారుల ఆదేశాల మేరకు వెంటనే న్యాయం చేశామని అన్నారు.



వినియోగదారులు ఎవరైనా ఏ వ్యక్తికైనా ఏ కనెక్షన్ల అవసరం అయినా వారికి వారే మీ సేవ వద్దకు వెళ్లి డీడీలు తీసుకోవాలని మధ్యవర్తులు గానీ మా శాఖపరమైన ఉద్యోగులకు గాని డబ్బులు ఇవ్వద్దని అన్నారు. కనెక్షన్ అవసర నిమిత్తం ఎట్టి పరిస్థితుల్లో కార్యాలయానికి వెళ్లి అధికారులను సంప్రదించాలని అన్నారు. మండల ప్రజలకు తెలియజేస్తూ ఇకనుంచి రాము అనే వ్యక్తి మీ దగ్గర ఎటువంటి కనెక్షన్ల కోసమైనా డబ్బులు వసూలు చేసిన మిమ్మల్ని అడిగిన మీరు ఇచ్చిన మా శాఖ ఎటువంటి బాధ్యత వహించదని తెలియపరుస్తున్నామని మండలంలో ఇంకా ఈ బేతం రాము ద్వారా నష్టపోయిన వారు ఎవరైనా ఉంటే ధైర్యంగా విద్యుత్ కార్యాలయానికి వచ్చి వివరణ ఇవ్వాలని లేదా సమాచారాన్ని గోప్యంగా తెలియజేయాలి అంటే మండల విద్యుత్ శాఖలో కార్యాలయంలోని అధికారులను ఎవరైనా ఫోన్ ద్వారా ( ఏడి - 8712486074, ఏఈ - 8712486086 ఫోర్ మెన్ - 8712486087,ఎల్ ఐ 8712486088 నంబర్లకు సంప్రదించవచ్చని లేదా ఒక తెల్ల కాగితం పై లిఖితపూర్వకంగా ఆధారాలు మాకు ఇస్తే మీ గృహాలకు వచ్చి విచారణ జరపగలమని విచారణలో నిర్ధారణ జరిగితే శాఖా పరంగా అతనిపై కఠినమైన చర్యలు తీసుకొని, క్రిమినల్ కేసు నమోదు చేసి శాఖ పరంగా బాధితులకు న్యాయం చేస్తామని మీడియా ముఖంగా వినియోగదారులకు, మండల ప్రజలకు తెలియజేశారు

# ఘనంగా శ్యామ ప్రసాద్ ముఖర్జీకి జన్మదిన వేడుకలు

## ■ దమ్మాయిగూడ మున్సిపల్ మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి ప్రశాంతి

**దమ్మాయిగూడ, జులై 6, (నవభూమి న్యూస్):** భారతీయ జనసంఘ్,భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు శ్రీ శ్యామ ప్రసాద్ ముఖర్జీ గారి జయంతి సందర్భంగా ఆ మహనీయునికి ఘనంగా శతకోటి వందనాలతో నివాళులు అర్పించారు. ఆదివారం సాయంత్రం మహిళా మోర్చా అధ్యక్షురాలు శ్రీమతి ప్రశాంతి మేడం ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం ప్రగతి నగర్ కాలనీలో అరుణ శ్రీ ముత్తయ్య సారధ్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కౌకుంట్ల చంద్రారెడ్డి, జిల్లా నాయకులు డొంకెన రవీందర్ గౌడ్, దమ్మాయిగూడ మున్సిపాలిటీ అధ్యక్షులు తోట నరేష్ లు పాల్గొన్నారు. అనంతరం మున్సిపాలిటీలోని బిజెపి శ్రేణులు, ముఖ్యంగా మహిళా మోర్చా నాయకులు,

# పెద్దమ్మతల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు





**పాల్వంచ టౌన్ జులై 6 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. అన్నప్రా శనలు, వాహన పూజలు,తలనీలాలు, అమ్మవారికి ఒడి బియ్యం,చీరలు, కనుములు,తదితర మొక్కులను చెల్లించుకుని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థానం కార్యనిర్వహణాధి కారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు, చీకటి కార్తీక్, పెండ్లి రాంరెడ్డి, చెవుగాని పాపారావు, చందుపట్ల రమ్య చెరుకూరి శేఖర్ బాబు, ధర్మరాజుల నాగేశ్వరరావు, అడుచుమిల్లి సాయిబాబా భూక్య గిరిప్రసాద్ దేవస్థాన సిబ్బంది, పర్యవేక్షించారు

# వికలాంగుల సంఘం మండల అధ్యక్షుడిగా రాగల సుధాకర్ ఎన్నిక




**చర్ల జులై 6 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలంలోని వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నూతన మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా రేగళ్ల సుధాకర్ ని మండల అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది.


వయసు ప్రెసిడెంట్ గా ఈ ప్రసాద్, కార్యదర్శిగా బి సాగర్, సహాయ కార్యదర్శిగా జి సురేష్ రెడ్డి, కోశాధికారిగా శెట్టి సుబ్రహ్మణ్యం, జనరల్ సెక్రెటరీగా సంతపూర్ సతీష్, కార్యవర్గ సభ్యులుగా పూనం నానమ్మ, కుంజా కమల, కేశవులు, శంకరాచారి వారందరినీ వికలాంగులకు మండలంలోని సంక్షేమ పథకాలు అందేలా ఈ  కమిటీ మీ యొక్క కమిటీ వికలాంగుల అందరూ తెలియజేయడం జరిగింది. మారుమూల ప్రాంతాల్లో ఇప్పటికి సదరం సర్టిఫికెట్లు అందరి అందరూ దీనస్థితిలో ఉన్నారు. పై అధికారులకు తెలియజేసి మా  హక్కులను మా సంక్షేమ పథకాలను ప్రతి ఒక్క దివ్యాంగులకు అందేలా పోరాడుతామని, మండల అధ్యక్షుడు రేగళ్ల సుధాకర్ తెలియజేశారు.

# ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఐటిసి యాజమాన్యం

- ఐటిసి వాయు జల కాలుష్యం వల్ల
- క్యాన్సర్, శ్వాస, కిడ్నీ వ్యాధులకు గురవుతున్న ప్రజలు





**బూర్గంపాడు జులై 6 నవభూమి:** బూర్గంపాడు మండల పరిధిలో సారపాక లో ఐటీసీ కర్మాగారం నిర్వహించి సుమారు పదుల సంవత్సరములు అవుతున్నప్పటికీ నేటి వరకు వందల వేల సంఖ్యలో శ్వాస, కిడ్నీ, క్యాన్సర్ బాధితులు దిన దినము వ్యాధుల బారిన పడుతున్నారు. ఐటిసి కర్మాగారం విడుదల చేస్తున్న రసాయన వ్యర్ధపదార్థాల వల్ల రైతుల పంట అపారమైన నష్టం వాటిల్లుతున్నాయి. మూగజీవులు రోగాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నాయి. వీటి విషయమే అధికారులు నాయకులు పట్టించుకోవడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఐటీసీ విడుదల చేస్తున్న జల వాయు కాలుష్యం వల్ల కొన్ని వేల మంది క్యాన్సర్, శ్వాస సంబంధితమైన, కిడ్నీ బాధితులుగా గురవుతున్నారు. ఈ ఐటిసి పరిశ్రమ వలన ఎవరు లబ్ధి పొందుతున్నారు. ఎంతమందికి ఐ టి సి కి సహకరిస్తున్నారు. వారి స్వార్థం కోసం అమాయకులను బలి చేస్తూ ఐటిసి కి సహకరిస్తూ వారు మాత్రమే ప్రయోజనం పొందుకుంటున్నారు. కొందరు బడా బాబుల పెత్తనం కొనసాగిస్తూ ఐటీసీని స్వప్రయోజనం కోసం వాడుకుంటున్నారు. ఐటీసీ కర్మాగారం ఏర్పడినాటి నుండి నేటి వరకు చుట్టుపక్కల వారికి ప్రాధాన్యత ఇవ్వలేదు సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలను దత్తత తీసుకొని వారికి ఉపాధి అవకాశం కల్పించి, ఆ గ్రామాలను అభివృద్ధి చేయాలి ఏజెన్సీ ప్రాంతంలో నిర్మించిన ఐటీసీ కర్మాగారం ఎంతమంది ఎస్టీ, ఎస్సీ వాళ్లకు ఉపాధి కల్పించారు. కార్మికులు సంఖ్య ఎంత అందులో స్థానికులు ఎంతమంది ఉన్నారు. పొరుగు రాష్ట్రాల వారు ఎంతమంది ఉన్నారు. పొరుగు రాష్ట్రాల వారికి ఇచ్చిన ప్రాధాన్యత స్వరాష్ట్రం వారికి అనగా స్థానికులు వారికి ప్రాధాన్యత ఎందుకు ఇవ్వటం లేదు. జల వాయు కాలుష్యం వల్ల నష్టపోతు, ప్రాణాలు పోతున్న వారికి అవకాశం కల్పించకుండా వారిని పక్కన పెట్టి ఇతర రాష్ట్రాల వారికి లేదా స్థానికేతరాలకు ఎందుకు ప్రాధాన్నిస్తున్నారు. ఐటీసీ చుట్టుపక్కల గ్రామాల్లో ఎందుకు దత్తత తీసుకోవడం లేదు. బస్సెల్టర్స్, పాఠశాల ప్రహరీ గోడలు ఏర్పాటు సిసి రోడ్లు నిర్మిస్తే, సరిపోతుందా? ఎంతోమంది కిడ్నీ, క్యాన్సర్, శ్వాస వ్యాధుల భారినపడుతూ రోజు రోజుకు వేల సంఖ్యలో గురవుతున్న ఈ ఐటీసీ వలన బలైపోతుంటే యాజమాన్యం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ అధికారులకు నాయకులకు సహకరిస్తూ అమాయక ప్రజల్ని మోసం చేస్తున్న యాజమాన్యంపై చట్టమైన చర్యలు తీసుకునేది ఎవరు? తక్షణ కర్తవ్యంగా ఐటీసీ చుట్టుపక్కల సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న గ్రామాలకు గ్రామ సభ నిర్వహించి సరైన ఉపాధి అవకాశం కల్పించి విద్య వైద్య సౌకర్యాలు కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు. ఐటీసీ కర్మాగారం వల్ల అనేక నష్టాలు వాటిల్లుతున్నాయి. మనుషుల ఆరోగ్యం ప్రకృతి సంబంధమైన వాటిపై ప్రభావం చూపుతున్నాయి నీటి కాలుష్యం భూమి కాలుష్యం వాయు కాలుష్యం వంటివి ఈ కర్మాగారం వల్ల కలుగుతున్నాయి. ఐటీసీ కర్మాగారం విడుదల చేసే రసాయనాలు కలుషితాల వల్ల మనుషుల ఆరోగ్యాలపై ఎక్కువ ప్రభావం చూపుతున్నాయి. వాయు కాలుష్యం వల్ల వాయువును కలుషితం చేస్తాయి తద్వారా గాలి నాణ్యత తగ్గిస్తుంది మరియు శ్వాస కోస సంబంధిత వ్యాధులకు కారణమవుతాయి. నీటి కాలుష్యం వల్ల వ్యర్థాలు విడుదల అవటంవల్ల నీటి వనరులు కలుషితం అవుతాయి జల జీవులకు మరియు ప్రజలకు హాని కలుగుతుంది. భూమి కాలుష్యం వలన రసాయనాలు మరియు వ్యర్థాలు భూమిలో కలిసి పోవడం వల్ల భూమి కలుషితమవుతుంది. ఇది వ్యవసాయానికి పర్యావరణానికి హాని కలుగుతుంది. మనుషులపై ఐటిసి కర్మాగారం ప్రభావం చాలా ఉంటుంది శ్వాస కోస చర్మ సంబంధమైన వ్యాధులు వస్తాయి. కిడ్నీ క్యాన్సర్ బారిన పడే ప్రమాదం చాలా ఉంది సామాజిక నష్టాలు కలుగుతాయి. ప్రజల ఆరోగ్యం పై ప్రభావం పర్యావరణ క్షీణత జీవనశైలిలో మార్పు పర్యావరణం ప్రజల మధ్య విభేదాలు కలుగుతాయి. ఇంత నష్టం కలుగుతున్నప్పుడు చుట్టుపక్కల గ్రామాలకు ప్రాధాన్యత కల్పించాలని సామాన్య ప్రజలు వాపోతున్నారు.

## భవన నిర్మాణ కార్మికులు

# హక్కుల కోసం సంఘటితంగా ఉద్యమించాలి

- భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ




**ఇల్లెందు రూరల్ జులై 6 నవభూమి ప్రతినిధి:** తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం (ఇఫ్టూ) రాష్ట్ర మహాసభ ఆదివారం ఇల్లందులో బి. రాంసింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో ముఖ్య వక్తగా ఆంధ్రపదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం. రామకృష్ణ పాల్గొని మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికులుగా భవన నిర్మాణ కార్మికులు ఈ దేశంలో కోట్ల సంఖ్యలో పని చేస్తున్నారు, నిత్యం ప్రమాదకర ప్రదేశాలలో భాహుల అంతస్థుల భవనాలలో పని చేస్తున్న భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి భద్రత లేకుండా ఉన్నాయని ఆయన అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సమగ్ర చట్టం చేశామని ప్రగల్భాలు పలుకుతున్న పాలకులు కార్మికులకు ఎలాంటి న్యాయం సమకూర్చకుండా హక్కులకు భగం కలిగించే విధంగా వ్యవహరిస్తుందన్నారు. దేశంలో 44 కోట్లకు పైగా సంఘటిత, అసంఘటిత రంగంలో కార్మికులు పనిచేస్తున్నారని, వారికి అంతంత మాత్రంగా ఉన్న హక్కులను కాలరాచే విధంగా 44 కార్మిక చట్టాలను సవరణ చేసి కార్పొరేట్ శక్తులకు, బడా వ్యాపారస్తులకు అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తూ కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను దేశ కార్మిక వర్గం సంఘటితంగా ఉద్యమించి ఎండగట్టాలని, ఈ ఉద్యమంలో భవన నిర్మాణ కార్మికులు ముందుబాగాన నిలబడాలని రామకృష్ణ అన్నారు. ఇంకా ఈకార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి బాణోతు ఊక్లా, భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఇఫ్టూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్ కె మదార్ పాల్గొని మాట్లాడారు. ఇంకా ఈకార్యక్రమంలో కె భాస్కర్ రెడ్డి. రాంచంద్రు, సురేష్, రంగబాబు, పోలూరి శ్రీనివాస్, శివ, సట్ల యాకయ్య, కుమారి, చంటి, బలరాం, బండపల్లి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# మణుగూరు ఐటిఐ నుంచి ఎక్సెలెంట్ అవార్డు అందుకున్న విద్యార్థులు






**మణుగూరు జులై 6 నవభూమి ప్రతినిధి:** మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో చదువుకొని సింగరేణిలో ఉద్యోగాలు చేస్తున్న ఇద్దరు విద్యార్థులు తెలంగాణ ఎంప్లాయి మెంట్ అండ్ ట్రైనింగ్ శాఖ వారు అంద చేసిన ఎక్స్ లెంట్ అవార్డులను శనివారం హైదరాబాద్ లో అందుకున్నారు. తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు అయిన తరువాత ప్రభుత్వ ఐటిఐ ల్లో చదువుకుని ఉన్నత ప్రభుత్వ రంగా సంస్థల్లో ఉద్యోగం పొందిన విద్యార్థులను కార్మిక ఉపాధి శాఖ మంత్రి వివేక్ వెంకటస్వామి ఘనంగా సన్మానం చేసినారు. మణుగూరు ప్రభుత్వ ఐటిఐ లో చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండడం అభినందనీయమని పలువురు కొనియాడారు. తెలంగాణ ప్రభుత్వం ఐటిఐ ల ద్వారా అందిస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకోని ఉన్నత శిఖరాలకు ఎదగాలని కోరారు. ప్రభుత్వ ఐటిఐ నుంచి అవార్డులు పొందిన ఎలక్ట్రీషన్ విద్యార్థి ఎస్ డి సమీర్, జె. ద్వారకామై లను ఐటిఐ ప్రిన్సిపాల్ బడుగు ప్రభాకర్, ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి రవి లు అభినందించారు.

# గిరిజన విద్యాశాఖకే వన్నె తెచ్చిన బుల్లి సూర్యనారాయణ



**పాల్వంచ టౌన్ జులై 6 నవభూమి ప్రతినిధి:** తమ విధులను అంకితభావంతో పని చేస్తే ఉండే సంతృప్తి వేరని గిరిజన విద్యాశాఖలో గత 31 సంవత్సరాలుగా అంకితభావంతో పనిచేసిన బుల్లి సూర్యనారాయణ గిరిజన విద్యాశాఖ కే వన్నె తెచ్చారని పాల్వంచ ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.బద్రు అన్నారు. ఆదివారం పెద్దమ్మ తల్లి ముంతాజ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన ఉద్యోగ పదవి విరమణ సన్మాన కార్యక్రమంలో ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల రేగళ్ళ తండ ప్రధానోపాధ్యాయులు రమేష్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. టీఎస్ టి డబ్ల్యు టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి. రాములు నాయక్ సంఘానికి చేసిన వారితో ఉన్న అనుబంధాన్ని గిరిజన విద్యార్థులకు వారు చేసిన సేవలను కొనియాడారు. టీఎస్ టి డబ్ల్యు టి యు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కారం సర్వేశ్వరరావు దొర, ఎన్. శంకర్, ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల కమలాపురం ప్రధానోపాధ్యాయులు చింత బుట్టి రాములు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి మండల విద్యాశాఖ అధికారి పి కృష్ణయ్య దొర, టీఎస్ టి డబ్ల్యూటీ యు రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మూడు బాలు రేగళ్ల తండా ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల ఎల్ ఎఫ్ ఎల్ ప్రధానోపాధ్యాయులు జి.హరి, ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల రేగళ్ల తండా ఉపాధ్యాయులు కేదారేశ్వర రావు, టీఎస్ టి డబ్ల్యు టి యు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎన్. కృష్ణ, రాజేంద్రప్రసాద్, సీనియర్ ఉపాధ్యాయులు వి. రఘు, ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల రేగళ్ల తండా ఉపాధ్యాయులు. సంఘ సభ్యులు, బంధుమిత్రులుతదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులు, పారిశుద్ధ్యంపై అధికారులు దృష్టి సారించాలి

## ■ మణుగూరు తెలుగుదేశం పార్టీ

**మణుగూరు జులై 6 నవభూమి ప్రతినిధి:** పారిశుధ్య నిర్వహణ లోపించడంతో ఏరులై పారుతున్న మురుగు, చెత్తాచెదారంతో కంపు కొడుతున్న గ్రామాలు, సీజనల్ వ్యాధులతో మంచాన పడుతున్న గిరిజనులు, పట్టించుకోని ప్రత్యేకాధికారులు. బ్లీచింగ్ లేదు, ఫాగింగ్ చేయట్లేదు, నిధులు లేవంటున్న స్పెషలాఫీసర్లు విష జ్వరాల బారిన పడుతున్న ప్రజలు. మణుగూరు మండలంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మండల టిడిపి సీనియర్ నేత మల్లిడి లోకేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో సీజనల్ వ్యాధులు మరియు పారిశుద్ధ్యం పై దృష్టి సారించాలని అధికారులకు హితవు పలికారు. మండలంలోని మున్సిపాలిటీ మరియు పలు పంచాయతీలు ఎక్కడికక్కడ చెత్తాచెదారంతో దర్శనమిస్తున్నాయి. ఇళ్ల మధ్యలో మురుగు గుంతలు, ఖాళీ ప్రదేశాల్లో అడవిని తలపించే గుబురు చెట్లు కనిపిస్తున్నాయి. వీటిని మున్సిపల్ అధికారులు మరియు పంచాయతీ ప్రత్యేక అధికారులు పట్టించుకోవడం లేదు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల బారిన పడకుండా దోమల నివారణ చేయాల్సి ఉంది. స్పెషల్ ఆఫీసర్ పాలనలో ఒక్కసారి కూడా ఫాగింగ్ చెయ్యలేదని జ్వరపీడితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారని వాపోయారు. అలాగే ఇటీవల వర్షాలు కురవడంతో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయి.




విషజ్వరాలతో చిన్నారుల నుంచి పెద్దల వరకూ అల్లాడుతున్నారు. ప్రజానీకం వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు గ్రామాల్లో చెత్తను తొలగించడంతో పాటు మురుగునీటిని బయటకు పంపి బ్లీచింగ్ చల్లాలని ఉన్నతాధికారులు మేలుకోవాలని విస్తారంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వ్యాధులు ప్రబలకముందే పటిష్ఠ చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రధానంగా పారిశుధ్యం, మురుగునీటి మళ్లింపుపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు యాలమాటి పూర్ణచంద్రరావు, మండల సీనియర్ నాయకులు యార్లగడ్డ రాజా, పట్టణ కార్యదర్శి పాల్వాయి సుధాకర్, బచ్చుల సుమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బంజారాల హక్కుల కోసం కొట్లాడుతాం

- ■ రాజ్యాధికారం ఇచ్చిన కాంగ్రెస్ బంజారాలకు రాజ్యంలో భాగం ఇవ్వరా?
- ■ మా సొమ్మును వేరే శాఖలకు ఎలా కేటాయిస్తావ్ రేవంత్ రెడ్డీ
- ■ సేవాలాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్
- ■ సేవాలాల్ సేన నూతన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ హుస్సేన్ నాయక్‌కు ఘన సన్మానం



**పాల్వంచ టౌన్ జులై 6 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వము తన మ్యానిపెస్టో ఒక్కసారి అయినా చూడాలని, మంత్రి పదవులు కోసం చేతులు చాచాల్సిన అవసరం లేదనీ, మనం మన హక్కుల కోసం కొట్లాడి మనం సాదించుకోవాలనీ, ఏకపక్షంగా బంజారాలు కాంగ్రెస్కు ఓట్లు వేస్తే ఈ ప్రభుత్వం అన్యాయం చేసిన విషయాన్ని గుర్తు చేశారు సేవా లాల్ సేన వ్యవస్థాపక అధ్యక్షులు భూక్య సంజీవ్ నాయక్. గోర్ బోలిని ఐదోవ(5) షెడ్యూల్ లో చేర్చాలని డిమాండ్ చేశారు. పాల్వంచ పట్టణ పరిధి బంజారా భవన్ లో పాల్వంచ మండల అధ్యక్షులు పరమేష్, జిల్లా అధ్యక్షులు మాలోత్ శివ నాయక్, యువ సేన జిల్లా అధ్యక్షులు బానోత్ భరత్ నాయక్ ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా భూక్య సంజీవ్ నాయక్ మాట్లాడుతూ బంజారాల హక్కుల కోసం కొట్లాడుతాం అని అన్నారు. రాజ్యాధికారం ఇచ్చిన కాంగ్రెస్ బంజారాలకు రాజ్యంలో భాగం ఇవ్వరా అని సంజీవ్ నాయక్



ప్రశ్నించారు. బానోత్ హుస్సేన్ నాయక్ నూతన రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ నన్ను నమ్మి రాష్ట్ర బాధ్యత అప్పజెప్పిన సంజీవ్ నాయక్ ఆలోచన, సంఘ నిర్మాణానికి, కట్టుబాట్లు తగ్గట్లు ముందుకు సాగుతానని, రాష్ట్ర వ్యాప్తంగా సేవాలాల్ సేన కమిటీ నిర్ణయంకు గౌరవిస్తూ ముందు వెళ్తానని పేర్కొన్నారు. రమేష్ రాథోడ్ మాట్లాడుతూ సేవాలాల్ సేన ఆశయాలు, లక్ష్యాలు దిశ నిర్దేశం చేశారు. జిల్లాల వారీగా కమిటీ నిర్మాణం, 9 అనుబంధ సంఘాల బాధ్యతలు గుర్తు చేసారు. లగచర్ల, పోడుకు తోడు పాద యాత్ర, సంత్ శ్రీశ్రీ సేవాలాల్ మహారాజ్ ఫిబ్రవరి 15 ప్రభుత్వ అధికార జయంతి, తండాల పంచాయితీ సాధించిన సంజీవ్ నాయక్, సేవాలాల్ సేన సంఘము గొప్పతనం అనీ కొనియాడారు. సభ అధ్యక్షుడు బానోత్ రాములు నాయక్, టియస్ టిటీఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వహించారు. రైతుసేన రాష్ట్ర అధ్యక్షులు బానోత్ కిషన్ నాయక్ మాట్లాడుతూ నూతన రాష్ట్ర అధ్యక్షులకు స్వాగతం పలికి నారు. ఉద్యోగ సేన రాష్ట్ర అధ్యక్షులు బాబులాల్ నాయక్ కార్యక్రమ విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదములు తెలిపారు. గుగులోత్ దేవిలాల్ నాయక్ మాట్లాడుతూ 60 నియోజకవర్గములో ఓట్ల ద్వారా ప్రభావితం చేయగల బంజారాలకు కనీసం మంత్రి పదవి ఇవ్వకపోవడం దారుణం అన్నారు. చీమల సత్యనారాయణ, తుడుం దెబ్బ నాయకులు మాట్లాడుతూ సేవాలాల్ సేన ఆశయాలు గొప్పవని, అన్ని సామాజిక, కులాల హక్కుల కోసం కొట్లాడే సంఘము అని, అందుకే వర్గ విభేదాలు వదిలి ముందుకు వెళ్తున్న సేవాలాల్ సేన సైనికులు అని కొనియాడారు. సేవాలాల్ ఉద్యోగ సేన రాష్ట్ర ధ్యక్షులు భూక్య బాబూలాల్ నాయక్, మాట్లాడుతూ జీఓ నెంబర్ 3 స్థానంలో మారో జీఓ తెచ్చి గిరిజన ఉద్యోగస్తులకు న్యాయం చేయాలనీ, సేవాలాల్ ఉద్యోగ సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సపవాట్ బాలకృష్ణ మాట్లాడతూ ఉద్యోగ సమస్య పరిష్కరించాలని, నూతన కమిటీ బాధ్యతను ఖచ్చితంగా పాటిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన రాష్ట్ర ఇంచార్జ్ సైదా నాయక్, వ్యవస్థాపక సభ్యులు స్వరాజ్ నాయక్, బానోతు కిషన్ నాయక్, బాబూలాల్ నాయక్, బాలకృష్ణ చౌహన్, తేజావత్ మోహన్, రామారావు, భాస్కర్ నాయక్, గాదె నర్సిరెడ్డీ, ఉపాధ్యాయ సంఘ నాయకులు కె, వెంకటేశ్వర్లు, తేజావత్ రాములు నాయక్, కాన్సిరామ్ తదితరులు పాల్గొన్నారు.





# శ్రీ విజ్ఞాన్ అభినందనలు

## భానుప్రసాద్‌కి ఐఐఐటిలో అడ్మిషన్



**మణుగూరు జులై 6 నవభూమి ప్రతినిధి:** మణుగూరు గుట్టమల్లారం ప్రాంతానికి చెందిన శ్రీ విజ్ఞాన్ స్కూల్ విద్యార్థి మేడ భానుప్రసాద్ పదవ తరగతిలో అత్యుత్తమంగా 580 మార్కులు సాధించి తన ప్రతిభను నిరూపించుకున్నాడు. ఈ శుభపరిణామం ఫలితంగా, అతడికి మహబూబ్‌నగర్ లోని ఐఐఐటి (ఆర్‌జియుకెటి)లో సీటు లభించింది. ఇది మా విద్యార్థి కృషికి, తల్లిదండ్రుల ప్రోత్సాహానికి మా ఉపాధ్యాయుల అంకితభావానికి నిదర్శనం. మేడ భానుప్రసాద్ కు మా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాం. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాం. ఈ విజయం మిగతా విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తుంది. ఇది మా స్కూల్ కి గర్వకారణం అని కరస్పాండంట్ సప్పిడి సాంబశివ రెడ్డి తెలిపారు. ఐఐఐ టి లో అడ్మిషన్‌కి మణుగూరు లో మా శ్రీవిజ్ఞాన్ స్కూల్ నుండి ప్రతి సంవత్సరం ఒకరు అర్హత పొందటం అనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రత్నకుమార్, దుర్గాదేవి, ధనలక్ష్మి రజిత లు పాల్గొన్నారు

# మాజీ ఉప ప్రధాని డాక్టర్ జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతి



**భద్రాచలం జులై 6 నవభూమి ప్రతినిధి:** స్థానిక అంబేద్కర్ సెంటర్ నందు మాదిగ సంఘాల ఆధ్వర్యంలో అణగారిన కులాల హక్కుల కోసం శ్రమించిన మాజీ ఉప ప్రధాని బాబు జగజీవన్ రావ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం తెలంగాణ మాదిగ దండోరా జిల్లా అధ్యక్షులు గురజాల వెంకటేశ్వర్లు మాదిగ, ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా సీనియర్ నాయకులు అలవాల రాజా పెరియార్, సత్యనారాయణ మాట్లాడుతూ బాబూ జగ్జీవన్ రామ్ అణగారిన వర్గాల అభివృద్ధి కోసం అలుపెరుగని కృషి చేసిన మహనీయుడు, మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ గారు. స్వాతంత్ర్య సమర యోధుడిగా, సంఘసంస్కర్తగా రాజకీయ నాయకుడిగా దేశానికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయం. నేడు బాబూ జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలతో నివాళులు అర్పించారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వం బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాన్ని భద్రాచలం ప్రధాన కూడలిలో విగ్రహ ఏర్పాటు చేసి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మహాజన మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, మాదిగ మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు వలదాసి వెంకటమణ, ఇసంపల్లె ముత్యం, పేరాల వెంకటేశ్వర్లు, పిడియాల నాగ శ్రీను,సినిగిరి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు

# తిరుమల మిడోస్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు

**మేడ్చల్ - జూలై 6:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తిరుమల మిడోస్ కాలనీ వాసుల యొక్క సమస్య లను జిల్లా ఇన్చారి మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ని కలిసి వారికీ వివరించడం జరిగింది. అందుకు మంత్రి వర్యులు సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కారించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంద సం

# పెండింగ్ స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీం

- బిల్లులను తక్షణమే విడుదల చేయాలి
- ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకి వినతి పత్రం అందజేసిన ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ



**భద్రాచలం జూలై 6 నవభూమి ప్రతినిధి:** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ అలాగే బెస్ట్ అవైలబుల్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని స్థానిక భద్రాచలం నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం . వెంకట్ రావు కి ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ అధ్యక్షతన వినతి పత్రం ఇవ్వడం జరిగింది. భద్రాచలం శాసనసభ్యులు డాక్టర్ తెల్లం వెంకట్ రావు స్పందన స్థానిక శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు సానుకూలంగా స్పందిస్తూ తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని విద్యార్థులకు అన్యాయం జరగకుండా చూస్తానని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది అని అన్నారు. యస్. భూపేందర్, జిల్లా ఉపాధ్యక్షులు కొప్పుల రవీందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఆరు సంవత్సరాల నుండి 8,158 కోట్ల రూపాయల పెండింగ్ లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్షిప్స్ విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. విద్యార్థుల దగ్గర నుండి కాలేజ్ యాజమాన్యాలు బలవంతంగా ఫీజులు కట్టాలని విద్యార్థులను వారి తల్లిదండ్రులను వేధిస్తూ పెండింగ్ ఫీజులను బలవంతపు వసూలు చేస్తున్నారని అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుందని విద్యార్థుల సమస్యలను గాలికి వదిలేసిందని రాష్ట్ర ప్రభుత్వానికి విద్యారంగం మీద ఏమాత్రం ప్రేమ లేదని వారు అన్నారు. రాష్ట్రంలో 13 లక్షల మంది బడుగు, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు పై చదువులకు వెళ్లాలంటే సర్టిఫికెట్ల కోసం కాలేజ్ చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని కొన్ని కళాశాలలో ముక్కు పిండి మరి వసూలు చేస్తున్నారని తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజు బకాయిలు విడుదల చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు గడుస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రినీ నియమించటకపోవడం సిగ్గుచేటని అలాగే విద్యారంగంలో అనేక సమస్యలతో సతమతమవుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడంలేదని విద్యారంగా సమస్యలు పరిష్కారం చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు రవీందర్, చందు వర్ధన్, దేవ, తదితరులు పాల్గొన్నారు

# 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

- సిఐటియు నాయకులు బండారు శరత్ బాబు



**భద్రాచలం జులై 6 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం జూలై 6, కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకు వస్తున్న నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఉద్యోగ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఉద్యోగ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు కోరారు. సిఐటియు పట్టణ కమిటీ సమావేశంలో ఆయన ప్రసంగించారు. ఈ సమావేశానికి వైవి రామారావు అధ్యక్షత వహించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానానికి బదులు 10 గంటల పని విధానం ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తీసుకు వచ్చిందని, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అమలు చేయాలని ప్రయత్నం చేస్తుందని ఇటువంటి కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని ఆయన కోరారు. జూలై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సమ్మె కేంద్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగాలని అన్నారు. సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు జిల్లా ఉపాధ్యక్షులు ఎం.వి నర్సారెడ్డి మాట్లాడుతూ ఇప్పటికే జూలై 9 దేశవ్యాప్త సమ్మె జయప్రదం కోసం విస్తృతమైనటువంటి కార్యక్రమాలు ప్రచారం జరుగుతోందని జులై 9 వ తారీకు జరిగే ర్యాలీని ఉద్యోగులు కార్మికులు సంఘటిత అసంఘటిత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడ్డం స్వామి, సిఐటియు నాయకులు పారేల్లి సంతోష్ కుమార్, కొలగాని రమేష్, నకరికంటి నాగరాజు, ఎస్ అజయ్ కుమార్ అప్పారి రాము, గుమ్మడి నాగరాజు, ఎస్ భూపేందర్, తదితరులు పాల్గొన్నారు

# తొలి ఏకాదశి సందర్భంగా ఆలయానికి వేలాదిగా భక్తులు

**ఎర్రుపాలెం,నవభూమి,జూలై 6:** తొలి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయాన్ని ఆదివారం వేలాది మంది భక్తులు దర్శించుకుని శ్రీ మహా విష్ణువు లక్ష్మీదేవిలఅనుగ్రహంకలగాలని స్వామి వారికి ప్రత్యేకపూజలునిర్వహించుకున్నారు. ఆలయంలో ఏకువ జామున నుండే తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు ప్రధాన అర్చకులు ఉప్పలశ్రీనివాస శర్మ ఆధ్వర్యం లో వేదపండితులు,అర్చకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస శర్మ మాట్లాడుతూ తొలి ఏకాదశి శయన ఏకాదశి విశిష్టతను గురించి భక్తులకు వివరించారు. హిందూ సాంప్రదాయంలో అత్యంతప్రాముఖ్యతకలిగినతొలి ఏకాదశి పండుగలకు ఆదిఅని,సంవత్సరంలోఅన్ని పండుగలనువెంటబెట్టుకొచ్చేతొలిఏకాదశి విశిష్టతఎంతో గొప్పదని తెలిపారు. ఆషాడ శుద్ధఏకాదశినితొలి ఏకాదశిఅంటారన్నారు. ఏకాదశి అంటే 11 అని అర్థం. మనకు ఉన్నటువంటి ఐదు జ్ఞానేంద్రియాలు,ఐదు కర్మేంద్రియాలు వీటిని పనిచేయించే అంతరేంద్రియం ఆయన మనసు కలిపితే 11. ఈ 11 ఏకోన్ముఖంగా పనిచేసే సమయమే ఏకాదశి అని తెలిపారు. ఉత్తర దిశగాఉన్న సూర్యుడు ఈరోజు నుండి దక్షిణ దిశకు వాలుతున్నట్లు కనిపిస్తాడని తెలిపారు. ఈరోజు నుండి దక్షిణాయనం ప్రారంభ మవుతున్నట్టు సూచిస్తుంది. మహోన్యత మైన ఏకాదశి పర్వదినాన వ్రతాన్ని ఆచ రిస్తే సూర్యచంద్ర గ్రహణములలో భూమి దానమిచ్చినంత,అశ్వమేధయాగం చేసి నంత,60 వేల సంవత్సరాలు తపస్సు చేసినంత పుణ్యం వస్తుందని తెలిపారు. ఉపవాసాలు ఉంటే ఆరోగ్యంఎంతో



గొప్ప గా ఉంటుందన్నారు. ఈరోజు అన్నదానం చేస్తే ఎంతో మోక్షం,అష్టైశ్వర్యాలు సిద్ధిస్తా యన్నారు. ఇది రైతులపండుగఅని అన్నారు. ఈరోజు మొక్కజొన్న పేలాలనుమెత్తటి పొడిగా దంచి అందులో నూరిన బెల్లం కలిపి దేవుడికి నైవేద్యంగా సమర్పించి మనం ప్రసాదంగా తీసుకుంటామని తెలి పారు. తొలి ఏకాదశి రోజు ఈ పేలాపిండిని తప్పనిసరిగా ప్రతివారు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా జనసంఘ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ జయంతి





**ఇల్లెందు జులై 6 నవభూమి ప్రతినిధి:** బిజెపి పార్టీ మండల అధ్యక్షులు భట్టు రమేష్ ఆధ్వర్యంలో భారతీయ జనసంఘ్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు శ్యాం ప్రసాద్ ముఖర్జీ 124వ జయంతిని పురస్కరించుకొని ఇల్లందు ఏరియా హాస్పిటల్ నందు రోగులకు పండ్లు ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ పసుమర్తి సాయి చరిష్మా చేతులు మీదుగా రోగులకు బ్రెడ్ ప్యాకెట్లను అందించడం జరిగింది. మండల పరిధిలోని వివిధ బూత్ ల నందు మొక్కలను నాటే కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇల్లందు మండల అధ్యక్షులు భట్టు రమేష్ మాట్లాడుతూ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, ప్రముఖ జాతీయవాద నేతలలో ముఖ్యుడు. 1951లో భారతీయ జనసంఘ్ పార్టీ స్థాపించిన ముఖర్జీ ఆధునిక హిందుత్వ, హిందూ జాతీయవాదాన్ని ప్రగాఢంగా విశ్వసించాడు. హిందూ మహాసభ, రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సభ్యుడైన శ్యాం ప్రసాద్ ముఖర్జీ, జనసంఘ్‌ను స్థాపించి దేశంలో తొలి హిందూవాద రాజకీయ పార్టీని స్థాపించిన నేతగా స్థానం పొందినాడు. ఒకే దేశం ఒకే జెండా ఒకే రాజ్యాంగం ఉండాలని జమ్మూ కాశ్మీర్ కు స్వయం ప్రతపత్తిని కల్పించే 370 ఆర్టికల్ కు వ్యతిరేకంగా పోరాడి తన ప్రాణాలని అర్పించిన భరత మాత ముద్దు బిడ్డ డా. శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ అని ఉద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర యువమోర్చ కార్యవర్గ సభ్యులు సేనాపతి మురళి కృష్ణ, శ్రీకాంత్, పవన్, రజత్, వీరన్న, సందీప్, సతీష్, కళ్యాణ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# గౌడన్న కులవృత్తి జీవన పోరాటానికి నా మద్దతు

## బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ - జూలై 6:(నవభూమి ప్రతినిధి)** భారతదేశం కుల వృత్తులు ఆధారిత గ్రామీణ వ్యవస్థకు గొడ్డలిపెట్టులాగా డబ్బే ప్రధానంగా కొంతమందిఇష్టారీతినవ్యవహరించడం శోచనీయం అని ఆవేదన వ్యక్తం చేసిన సుదర్శన్ రెడ్డి .ఘట్కేసర్ మండలం కొర్రేముల అనుబంధంగా వెంకటాపూర్, చౌదరిగూడ, నారపల్లి గ్రామాలకు చెందిన గౌడ సోదరులు కల్లుగీత కార్మికుల జీవన ఆదారం అయిన తాటి చెట్లను నరికేస్తున్న రియల్ ఎస్టేట్ వ్యాపారుల చర్యలకు నిరసనగా గౌడన్నల నిరవదిక నిరహార దీక్షకు సంఘీభావం ప్రకటించిన సుదర్శన్ రెడ్డి ప్రభుత్వం ముందుకు వచ్చి ఇటువంటి చర్యలను అడ్డుకోకపోతే అంతరించిపోతున్న జాబితాలో తరతరాలుగా తెలంగాణ సంప్రదాయం అయిన కల్లు కూడా అంతరించిపోయే ప్రమాదం ఉందని,ఇప్పటికైనా మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నేతలు ఈ విషయంపై దృష్టి సారించి గౌడన్నలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు...ఈ విషయంపై ఆయన ఎక్సైజ్ అధికారులు కో ఆపరేటివ్ అధికారులతో మాట్లాడడం జరిగింది.

# వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్య మహాసభ

## ■ జిల్లా ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్ జన్మదిన వేడుకలు

**ఇల్లెందు జులై 6 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి యెలుగూరి నగేష్ కుమార్ పుట్టినరోజు వేడుకలు ఆదివారం ఇల్లందు వాసవి క్లబ్ వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రాతఃకాలం శ్రీ కోట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేయించి అనంతరం ఇల్లందులోని ప్రభుత్వ ఆసుపత్రిలో యెలుగూరి నగేష్ కుమార్ మరియు ప్రభుత్వ వైద్యశాలలోడాక్టర్ చరిష్మా తో కలిసి రోగులకు, బాలింతలకు వృద్ధులకు చిన్న పిల్లలకు సుమారు 50 మందికి పాలు, పండ్లు, బ్రెడ్ వితరణ చేయడం జరిగింది వారితో పాటు ఆస్పత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ కార్మికులకు పాలు, పండ్లు ఇవ్వడం జరిగింది. తరువాత ఆస్పత్రి ఆవరణంలో మూడు మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా నగేష్ కుమార్ మాట్లాడుతూ ఇన్ని పుట్టినరోజులలో ఈ రోజు జరుపుకున్న పుట్టినరోజు నాకు చాలా సంతృప్తినిచ్చిందని, ఇది వరకు జరుపుకున్న పుట్టినరోజును ఇంటి వరకు లేదా స్నేహితుల వరకు చేసుకోవడం జరిగేది కానీ ఈరోజు ప్రత్యేకంగా నా పుట్టినరోజు వేడుకను వాసవి క్లబ్ వారు ప్రభుత్వ ఆసుపత్రిలో జరిపించడం చాలా ఆనందంగా ఉందని, నేను పాలు, బ్రెడ్ ఇవ్వగానే ఒక వృద్ధుడు ఆకలితో ఆనందం తో అవి తింటుంటే నాకు చెప్పలేని ఆనందం కలిగించి%శీ%దని వారి అందరి సమక్షంలో పుట్టిన రోజు జరుపుకొని వారి దీవెనలు పొందడం నాకు గొప్ప అనుభూతిగా ఉందని ఇంతటి చక్కటి కార్యక్రమాన్ని నా ద్వారా చేయించిన వాసవి క్లబ్ ఇల్లందు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు బోనగిరి రవి కిరణ్, ప్రధాన కార్యదర్శి కటకం సత్యేంద్ర కుమార్, కోశాధికారి తీర్ధాల నాగరాజు, వాసవి క్లబ్ జోన్ చైర్మన్ పుల్లూరు సతీష్ కుమార్, డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం ఆఫీసర్స్ యెలుగూరి మధు బాబు, సైఫా రాజశేఖర్, పర్మినెంట్ ప్రాజెక్టు ఇంచార్జ్ జొన్నల ఉపేంద్రనాథ్ గుప్తా, హరి హర క్షేత్ర ఆలయ కమిటీ డైరెక్టర్ కండే రమేష్, ఆర్యవైశ్య మహాసభ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్, మండల అధ్యక్షుడు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, ఆర్యవైశ్య పెద్దలు రాచర్ల వెంకటేశ్వర్లు, వాసవి క్లబ్ కార్యవర్గ సభ్యులు బోనగిరి రమేష్, మైలవరపు బసవయ్య, రామిడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.










# బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ జయంతి వేడుకలు





**పాల్వంచ జులై 6 నవభూమి ప్రతినిది:** బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ జయంతిని ఆదివారం ఘనంగా నిర్వహించారు. వేడుకలలో భాగంగా ఆయన చిత్రపటానికి పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు తమ కృషిని వివరించారు.ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి పొనిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ భారత దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిన గొప్ప దేశభక్తుడని, దేశ సమగ్రతకు, ఐక్యతకు జీవితాన్ని అర్పించిన మహానుభావుడన్నారు. కాంగ్రెస్ పాలనలో రెండు జెండాలు, రెండు రాజ్యాంగాలు ఉన్న పరిస్థితుల్లో భవిష్యత్తులో దేశ సమగ్రత దెబ్బతినకూడదని ఒకే జెండా %-% ఒకే రాజ్యాంగం అవసరమని గళమెత్తిన ధీరుడని, 1951లో భారతీయ జనసంఘ్‌ను స్థాపించి, హిందూ జాతీయవాదానికి బలమైన స్థాయిని కల్పించిన రాజనీతిజ్ఞుడు అన్నారు. దేశాభివృద్ధికి, సమగ్రతకు రాజకీయాలు వినియోగించాలి అనే దృక్పథం అప్పటినుంచే ఆయనలో ఉందని, అదే దారిలో నేడు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సబ్ కా సాథ్ %-% సబ్ కా వికాస్ %-% సబ్ కా విశ్వాస్ %-% సబ్ కా ప్రయాస్ నినాదాలతో కుల, మత, ప్రాంత భేదాలు లేకుండా దేశ అభివృద్ధికి పాటుపడుతున్నార న్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శులు భూక్యా సీతారాం నాయక్, యడ్లపల్లి శ్రీనివాస్ కుమార్, కొత్తగూడెం నియోజకవర్గ కో-కన్వీనర్ బుడగం రవి కుమార్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు దోమల రమేష్, కిసాన్ మోర్చా నాయకులు భూక్యా వెంకట్, జిల్లా కౌన్సిల్ మెంబర్ దున్నపోతుల రాజు, కాల్వ ప్రసాద్, బత్తుల వెంకటేశ్వరావు, గుండు రాజు, బానోత్ వెంకట్, నాగూర్ మీరా, శేఖర్, గిరి గౌడ్, గంధమల్ల రాము, ప్రతాప్, వెంకన్న, సీతారాములు, వెంకటేష్, డి. శ్రీను, క్రాంతి తదితరులు పాల్గొన్నారు

# చెరువు చుట్టూ ఫెన్సింగ్ ఎత్తుకెళ్లిన దొంగలు

**కూకట్ పల్లి, జూలై 6 (నవభూమి ప్రతినిధి):** హైదర్‌నగర్ డివిజన్ పరిధిలోని అంబీర్ చెరువు పరిసరాలు అసాంఘిక కార్యకలాపాలకు కేంద్రంగా మారుతుండటంపై స్థానికులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సాయంత్రం 6 గంటలు దాటితే చాలు, చెరువు గట్టు మందు బాబులతో కళకళలాడుతోందని, మత్తుపదార్థాల వాడకం, బర్త్‌డే హంగామాలతో శాంతి భద్రతలకు ముప్పుగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. చీకటి కమ్మితే మద్యం మత్తులో యువకులు గట్టు మీద హంగామా చేస్తుండగా, కొంతమంది జంటలుగా వచ్చి శృంగార ప్రదర్శనలు చేస్తుండటంతో కుటుంబాలు ఆ ప్రాంతానికి వెళ్లేందుకు భయపడుతున్నారు. మేమేమైనా అడిగామంటే ఎదురు దాడి చేస్తారేమోననే వారు భయం వ్యక్తం చేస్తున్నారు. పోలీస్ ల సాయం కోరినా స్పష్టమైన చర్యలు లేవని ఓ బాధితుడు చెప్పాడు. అంబీర్ చెరువును భద్రత పరంగా కాపాడేందుకు ఇరిగేషన్ శాఖ ఇనుప ఫెన్సింగ్ ఏర్పాటు చేసినా, దానిని రాత్రికి రాత్రే గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళ్తున్నారని తెలుస్తోంది. ఇప్పటికే పలుచోట్ల ఫెన్సింగ్ లేదన్నారు. ఇలాగే వదిలేస్తే మిగతా భాగాలూ ఎత్తుకుపోతారని, సంబంధిత శాఖలు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**సీసీ కెమెరాలు కనిపించవు..**

చెరువు చుట్టూ ఉండాల్సిన సీసీ కెమెరాలు కనపడటం లేదని, ఉన్నవీ పనిచేయడం లేదని ఆరోపణలు ఉన్నాయి. భద్రత కోసం ఏర్పాటు చేసిన సదుపాయాలు పనిచేయక ౕపోవడంతో అసాంఘిక శక్తులకు అవకాశంగా మారింది. అంబీర్ చెరువులో జరుగుతున్న అసాంఘిక కార్యకలాపాలపై పోలీసులు, రెవెన్యూ, ఇరిగేషన్ శాఖలు జోక్యం చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కోరుతున్నారు. ఇరిగేషన్ శాఖ ఫెన్సింగ్ తిరిగి ఏర్పాటు చేసి, దొంగతనాలను నిరోధించేలా చర్యలు తీసుకోవాలి. పోలీసు శాఖ రాత్రి గస్తీలు పెంచి, మద్యం వాడకంపై నిఘా పెట్టాలి. కూకట్ పల్లి జిహెచ్ఎంసి అధికారులు చెరువు పరిసరాలను అభివృద్ధి చేసి, కుటుంబాలు సందర్శించేందుకు అనుకూల వాతావరణం కల్పించాలి.

# యువత క్రీడలలో రాణించాలి

## రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి

**కూకట్‌పల్లి, జూలై 06, (నవభూమి ప్రతినిధి) :** యువత క్రీడలలో రాణించాలని రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి అన్నారు. పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అందజేసిన క్రీడా సామాగ్రిని ఆదివారం రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో కాలనీలో యూత్ పిల్లలకు క్రీడా సామాగ్రి అందజేశారు. వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలకు క్రీడలు ఎంతో ముఖ్యమని వారి అవసరాలకు క్రీడా సామాగ్రి ఎమ్మెల్యే ఇవ్వటం చాలా సంతోషకరంగా ఉందన్నారు. అధ్యక్షులవారు ఎమ్మెల్యే కి ప్రత్యేక అభినందనలు తెలిపారు

ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు సూర్యనారాయణ, శ్రీధర్, లక్ష్మీనారాయణ, శ్రీనివాసరావు, జి. ప్రసాద్, యూత్ కమిటీ సభ్యులు భార్గవ్, నందు, రిత్విక్, సాయి కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల మిడోస్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా: ఇన్చార్జి మంత్రి శ్రీధర్ బాబు

**మేడ్చల్ - జూలై 6:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని తిరుమల మిడోస్ కాలనీ వాసుల యొక్క సమస్య లను జిల్లా ఇన్చారి మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ని కలిసి వారికీ వివరించడం జరిగింది. అందుకు మంత్రి వర్యులు సానుకూలంగా స్పందించి సమస్యలను పరిష్కారించాలని అధికారులను ఆదేశించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి మంద సంజీవరెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ కొత్త చక్రపాణి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నల్ల పోచమ్మ ఆలయ విగ్రహం ప్రతిష్టంలో పాల్గొన్న: ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

**మేడ్చల్ - జూలై 6:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చెంగిచర్ల లోని కనక దుర్గ కాలనీలో నూతనంగా నిర్మాణం చేపట్టిన నల్ల

# పేదలు కన్న కలలు కాంగ్రెస్ పార్టీతోనే సహకారం

- లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు అందించిన నాయకులు







**ఎర్రుపాలెం,నవభూమి,జూలై 6:** పేద ప్రజల కన్న కలలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతాయని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు అన్నారు. ఇల్లు లేని నిరు పేదలకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పట్టాలు అందించి పేదలకష్టాలు తీర్చివారి కలలనుసహకారంచేసినఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకుమండలప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎర్రుపాలెం మండలంలోని ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయిన లబ్ధిదారులకు ఆదివారం మధిరలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో పివిఆర్ గార్డెన్ లో జరిగిన కార్యక్రమంలో మండల అధికారులు,మండల కాంగ్రెస్ నాయకులు అందజేశారు. మండల పరిధిలోని భీమ వరం,ఇనగాలి,బనిగండ్లపాడు,మీనవోలు, సక్కునవీడు,జమలాపురం,పెద్ద గోపవరం, రామన్నపాలెం,అయ్యవారిగూడెం,రేమిడి చర్ల,కొత్తపాలెం గ్రామాలకు చెందిన లబ్ధి దారులకు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి,మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు, ఎంపీడీఓ బి సురేందర్,ఎంపీవో జి శ్రీలక్ష్మి, గ్రామ కార్యదర్శుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో చావా రామకృష్ణ,ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, బొగ్గుల గోవర్ధన రెడ్డి,తలపురెడ్డి నాగిరెడ్డి, అనుమోలు కృష్ణారావు,పూర్ణ చంద్రారెడ్డి, వేమిరెడ్డి అనురాధ,గంటా తిరుపతమ్మ, పసుపులేటి వెంకటనారాయణ,కుడుము ల మధుసూదన రెడ్డి,విజయభాస్కర రెడ్డి, వేమిరెడ్డి గోపిరెడ్డి,సామినేని చెన్న కేశవ రావు,మంద కాంతారావు,ఇనపనూరి వసంత కుమార్,పిచ్చిరెడ్డి,శీలం రామిరెడ్డి, సాకి నాగరాజు,వరుణ్ కుమార్,కోట వజ్రమ్మ,కృష్ణయ్య,ఇందిరమ్మ లబ్ధిదారులు ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, క్లస్టర్ ఇంచార్జ్,మహిళా నాయకులు, గ్రామ కార్యదర్శులు హరికృష్ణ,కుమార్, గోపిచంద్,శివ,మధు,ఏలేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల రూపాయలు

# ఇస్తున్నాం

- ముదిగొండ మండలం వనంవారి కిష్టాపురంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్ నవభూమి ప్రతినిధి జూలై 6:** ఇందిరమ్మ ఇంటికి ఐదు లక్షల రూపాయలు ఇస్తున్నాం కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే ఇళ్ళు ఇస్తామన్న మాట నిలబెట్టుకున్నాం రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు లక్షల యాభై వేలు ఇళ్లు ఇస్తున్నాం గత టిఆర్ఎస్ ప్రభుత్వం లో డబుల్ బెడ్ రూం ఇళ్లు ఏ ఒక్క ఊర్లో ఇవ్వలేదు నాలుగు నెలలు పాదయాత్ర చేసి ప్రజల సమస్యలను తెలుసుకున్న ప్రజా ప్రభుత్వం లో ప్రతి ఒక్కరికీ ఇల్లు ఉండలనేదే లక్ష్యం ఏకాదశి రోజున పేదవారికి ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేస్తున్నాం మీ ఓటు వృధా కానివ్వను అని మాటిచ్చా ఆర్థిక మంత్రి గా ఉండి ప్రతి రూపాయి పొగేసి పేదలకు ఎలా పంచాలని ఆలోచన చేస్తున్నాం రాష్ట్రంలో1 కోటి 12 లక్షల కుటుంబాలు ఉంటే రేషన్ కార్డు ఉన్న 95 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం ఇస్తున్నాం 13 వేల 500 కోట్ల రూపాయల తో సన్నబియ్యం కోసం కేటాయించాము ఆరోగ్య శ్రీ ద్వారా 10 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తున్నాం 21వేల 500 కోట్లు మహిళలకు వడ్డీలేని రుణాలు ఇచ్చాము గత ప్రభుత్వం లో మహిళలకు వడ్డీలేని రుణం ఇవ్వలేదు. ఆరువేల కోట్ల రూపాయలు మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి చెల్లించింది. ప్రతి పేద కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం 21 వేల కోట్ల రూపాయలు మూడు నెలల్లోనే రుణమాఫీ చేసిన ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రూపాయలు రైతు భరోసా ఇచ్చిన చరిత్ర మాది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమి లేని వారికి సంవత్సరానికి 12 వేలు ఇవ్వబోతున్నాం. ప్రభుత్వం ఏర్పడినక 54 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాము. ఇంకా ముప్పై వేల ఉద్యోగాలు ఇవ్వాల్సి ఉంది. పదేళ్లు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ధనిక రాష్ట్రంలో ఇప్పుడు మేము అమలు చేస్తున్న పథకాలు ఎందుకు అమలు చేయలేదు. గ్రామంలో ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు ఉండాలి. ప్రజలకు జవాబుదారీ తనంగా ప్రభుత్వం ఉంది. ప్రజల అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం ఉంది. కాంగ్రెస్ వస్తే కరెంటు రాదు అన్నారు,కాంగ్రెస్ అంటేనే కరెంటు, కరెంటు అంటేనే కాంగ్రెస్. ఏ రాష్ట్రంలో ఇలాంటి పథకాలు లేవు. 17,500 కోట్ల రూపాయలు వ్యవసాయానికి వాడే విద్యుత్ కి చెల్లిస్తున్నాం. మీకు మిగిలే డబ్బులతో మీ పిల్లలను చదివించుకుంటారని ఆర్టీసీ కి మేమే చెల్లిస్తున్నాం. తెలంగాణ రాష్ట్రం లో అమలు చేస్తున్న పథకాలు ఇతర రాష్ట్రాలు రోల్ మోడల్ గా తీసుకుంటున్నాయి. మీ పిల్లల భవిష్యత్ మా బాధ్యత

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను 25 ఎకరాల్లో నిర్మిస్తున్నాం. వచ్చే సంవత్సరం నాటికి పూర్తి అవుతుంది.. పదేళ్ళ పాలనలో ఇళ్లు ఇవ్వలేక పోయారని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఇళ్ళు ఇస్తామని ఆనాడు చట్ట సభలోనే చెప్పా. ఇందిరమ్మ ఇళ్ళు మంజూరైన వారు వేగంగా నిర్మాణం చేసుకోవాలి. అధికారులు సమన్వయంతో ఇళ్లు నిర్మించాలి



# నేరేడ్ మెట్‌లోని శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయ కమిటీ నూతన చైర్మన్‌గా జిఎం రమేష్ నియామాకం



**మల్కాజిగిరి - నవభూమి ప్రతినిధి :** నేరేడ్మెట్ ప్రధాన రోడ్డులో ఉన్న చారిత్రాత్మకమైన శ్రీ అన్నపూర్ణ సహిత శ్రీ కాశీ విశ్వనాథ దేవాలయ నూతన చైర్మన్ గా జిఎం రమేష్ నియమితులయ్యారు. ఆయనతోపాటు ఆలయ కమిటీ వైస్ చైర్మన్ గా ఏ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సామల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా గంగాధరి కృష్ణ , కార్యదర్శిగా కొత్తింటి అశోక్ , సహాయ కార్యదర్శిగా బీవీ మనోజ్ , సీనియర్ అడ్వైజర్ గా ఎల్ విజయ్ కుమార్ లను నియమిస్తూ ఆలయ కమిటీ తీర్మానం చేసింది. ఆదివారం ఆలయంలో అధ్యక్షులు బి ఎం రాజారామ్ అధ్యక్షతన జరిగిన కమిటీ సమావేశంలో సభ్యుల హర్షధ్వనుల మధ్య ఏడుగురు కొత్తవారిని నియమించారు. అనంతరం నూతనంగా నియమితులైన వారి చేత ఆలయ అధ్యక్షులు బి ఎం రాజారామ్, ప్రధాన కార్యదర్శి గంగాధరి రాజు లు పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతనంగా ఆలయ కమిటీ చైర్మన్ గా నియమితులైన జి యం రమేష్ మాట్లాడుతూ ఆలయం ఏర్పడి 100 సంవత్సరాలు అయిన సందర్భంగా రాజగోపురం నిర్మాణం పూర్తి చేసి పీఠాధిపతుల తో ఘనంగా ప్రారంభోత్సవం చేశామని అన్నారు. అయితే ఆలయంలో ( ఆధునీకరణ ) పనులు రెన్యూవేషన్ చేసి ఆలయంలో ఉన్న 18 స్తంభాలకు ( పిల్లర్లు ) కు దేశంలో ఉన్న అష్టాదశ శక్తి పీఠం లకు సంబంధించిన అమ్మ వార్ల విగ్రహాలను ఇక్కడి స్తంభాలపై ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని శ్రావణమాసంలో చేపడుతామని అన్నారు. అలాగే శ్రీ శివపార్వతుల కళ్యాణ మండపాన్ని కూడా పెద్ద ఎత్తున నిర్మించాలని సంకల్పించి నట్లు జిఎం రమేష్ పేర్కొన్నారు. కోలాహలంగా జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అడ్వైజర్ ఇ గణేష్ కార్యనిర్వాహణ కార్యదర్శులు బి సువర్ణ లక్ష్మి , జే శివకుమార్ , ఏ సంతోష్ కుమార్, కోశాధికారి వేదవ్రత్ , సభ్యులు ఎన్ సుమంత్ , ఆలయ కమిటీ మేనేజర్ నవీన్ కుమార్ వేద పండితులు పాల్గొన్నారు .

# పారదర్శకంగా లబ్దిదారుల ఎంపిక

- దశల వారీగా అర్హులందరికీ ఇళ్లు
- విమానాశ్రయం కోసం చొరవ చూపండి
- జర్నలిస్టులకు బిపిఎల్ కోటాలో
- ఇళ్ల స్థలాల ఇవ్వాలి
- ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు





**కొత్తగూడెం జులై 6 నవభూమి ప్రతినిధి:** ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగానే జరిగిందని, దశలవారీగా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు అందిస్తామని ఎమ్మెల్యే, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల తొలివిడతలో భాగంగా లబ్ధిదారులకు హక్కుపత్రాలు, నిర్వాసితులకు పట్టాలు పంపిణీ కార్యక్రమం ఆదివారం కొత్తగూడెం క్లబ్లో మంత్రి చేతుల మీదుగా జరిగింది. ముందుగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సూచనల మేరకు లబ్దిదారుల ఎంపిక జరిగిందన్నారు. తాను ఈ ఎంపికలో జోక్యం చేసుకోలేదన్నారు. ఇళ్ళిపిస్తామంటూ ఎవరైన డబ్బులు డిమాండ్ చేస్తే ప్రజలు వెంటనే పోలీస్ కేసులు పెట్టాలని సూచించారు. పేదలకు న్యాయం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి మాటిచ్చారని, ఉమ్మడి జిల్లా కు ముగ్గురు మంత్రులు ఉండటంతో అనుకున్నట్లుగా అభివృద్ధి చేసుకునేందుకు వెసులుబాటు ఉంటుందన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ ఏర్పాటుతో అభివృద్ధి మరింత వేగం పుంజుకోనుందని, ఉద్యోగులకు కూడా హెచ్ఆర్ఎస్ పెరుగుతుందని, పన్నులు పెరుగుతాయని ప్రజలు భయపడుతున్నారని, ఒక్క రూపాయి కూడా టాక్స్ పెరిగే ప్రసక్తే లేదన్నారు. (టాక్స్ పెరగదని మంత్రి పొంగులేటి కూడా చెప్పారు). ఎలాంటి అవకతవకలకు తావులేకుండా ప్రజలకు మేలు చేసేందుకు కలిసిమెలిసి పనిచేద్దామని అనడంతో ఇప్పుడే కాదు రాబోయే రోజుల్లో సైతం కలిసిమిలిసే ఉంటాం అని మంత్రి ప్రక్క నుండి అనండంతో సభా ప్రాంగణంలో నవ్వులు పూశాయి. కొత్తగూడెం నియోజకవర్గంలో కొన్ని సమస్యలున్నాయని, వాటిని మంత్రి పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో చొరవచూపాలని, బిపిఎల్ కోటా క్రింది సాధారణ ధరలకు వారికి స్థలాలు కేటాయిస్తే మేలన్నారు. ఒకే ఇంట్లో రెండుమూడు కుటుంబాలవారు ఉంటున్నారని, స్లాబ్ ఉన్న ఇళ్లకు మరో ఇంటిని ఇచ్చే అవకాశం లేదనే నిబంధన ఉందని, కానీ కొడుకులకు వివాహం అయితే ఈ నిబంధనల వల్ల ఇబ్బంది ఉందని, దీనిని పరిగణలోనికి తీసుకుని వివాహమైన కుమారులుంటే వారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరీ చేయాలన్నారు. ఇది సంగరేణి ఏరియా అని, సింగరేణి భూముల్లో చాలా కాలంగా పేదలు నివాసలు ఏర్పాటు చేసుకుని ఉన్నారని, కొందరు స్థలాలు ఆపుకున్నారని, అలాంటి వారు ఇల్లు నిర్మించుకోవాలంటే క్రమబద్దీకరణ కావాలని అంటున్నారని, అలాంటివారు కూడా ఇందిరమ్మ ఇళ్లను కట్టుకునేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. పాల్వచంలో జీనెం 76 వలన ప్రతీ సారి సమస్యలు ఉత్పన్నమవుతున్నాయని, ఇది ఇబ్బందిగా మారిందన్నారు. ఎన్నికల వచ్చినప్పుడు దానిని మ్యూట్ లో పెడుతున్నారని, ఎన్నికల తర్వాత అన్మ్యూట్ చేస్తున్నారని చెప్పారు. దీనిపై ప్రత్యేక చర్యలు తీసుకుని సమస్యకు పరిష్కారం చూపాలని మంత్రి పొంగులేటిని కోరారు. కొత్తగూడెం విమానాశ్రయం విషయంలో చొరవ చూపాలని కోరారు. దీంతో స్పందించిన మంత్రి సమస్యల పరిష్కరానికి కృషి చేయనున్నట్లు వేదికపై నుండే హామీ ఇచ్చారు. సభా సమావేశం ప్రారంభానికి ముందు ఎమ్మెల్యే హాజరైన ప్రజల మధ్యలో కలియ తిరుగుతూ అందరినీ అప్యాయంగా పలుకరించి కరచాలనం చేశారు. ముందుగా ఎంపి రామసహాయం రఘురామిరెడ్డి మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అర్హులందరికీ మేలు చేకూరుతుందని, ఎవ్వరూ ఎలాంటి నిరాశకు గురికావాల్సిన పనిలేదన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ పథకాలన్నీ విడతల వారిగా అందుతాయని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డవలప్మెంట్ కార్పోరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, టిపిసిసి సభ్యులు నాగసీతారాములు, కోనేరు చిన్న, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, లక్ష్మీ దేవిపల్లి మండల కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ హనుమంతరావు, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వన మహోత్సవంలో

# 500 మొక్కలు నాటిన సింగరేణి సిఎండి బలరామ్





**కొత్తగూడెం జులై 6 నవభూమి ప్రతినిధి:** వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రామగుండం -1 ఏరియాలో సింగరేణి సిఎండి ఎన్.బలరామ్ పలుగు, పార చేత పట్టుకొని స్వయంగా 500 మొక్కలు నాటి అందరికీ స్ఫూర్తిగా నిలిచారు. తెలంగాణ ట్రీ మ్యాన్ గా పేరు తెచ్చుకున్న ఎన్. బలరామ్ 2019 నుండి ఇప్పటి వరకు ఆయన సింగరేణి వ్యాప్తంగా 52 ప్రదేశాలలోస్వయంగా 19,570 మొక్కలను నాటగా అవి నేడు వనాలుగా పెరుగుతున్నాయి. ఆదివారం నాటి కార్యక్రమంలో ఆయనతోపాటు ఏరియా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ ఇంకా ఇతర అధికారులు, కార్మికులు, కార్మిక సంఘాల నాయకులు కూడా పాల్గొని మరో 500 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో చైర్మన్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,ప్రతి అడుగు పచ్చదనం చేసేలా ప్రతి ఒక్కరూ తమకు గల ఖాళీ ప్రదేశాల్లో కనీసం మూడు మొక్కలను నాటాలని, వాటిని పెంచాలని కోరారు. భావితరాలకు మన వారసులకు మనం ఆస్తులు ఇవ్వాల్సిన అవసరం లేదని మొక్కలను పెంచి వారికి అందిస్తే అదే గొప్ప ఆస్తి అని ఆయన పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఇప్పటికే 14 వేల హెక్టార్లలో ఏడు కోట్లకు పైగా మొక్కలను నాటిందని, అవి నేడు పెద్ద వనాలుగా పెరుగుతున్నాయన్నారు. సింగరేణి ప్రాంతాలు ఇతర ప్రాంతాల కన్నా తక్కువ ఉష్ణోగ్రతలు కలిగి ఉంటున్నాయని, ఇది కేవలం మొక్కలు నాటడం వలన మాత్రమే సాధ్యపడిందన్నారు. కొత్త గనులు ప్రారంభిస్తున్నప్పుడు, రోడ్ల విస్తరణ సందర్భంగా అక్కడ ఉన్న వృక్షాలను తొలగించాల్సి వచ్చినప్పుడు వాటిని నరికి వేయకుండా వాటిని ట్రాన్స్ లోకేషన్ పద్ధతిలో వేరేచోటికి తీసుకెళ్లి తిరిగి నాటడం జరిగిందని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు వ్యక్తిగతంగా ప్రథమ ప్రాధాన్యతనిస్తూ మొక్కలు నాటుతూ వస్తున్నానని, తాను నాటిన మొక్కలు 40 మినీ వనాలుగా పెరగడం ఎంతోసంతోషంగా ఉందన్నారు. సింగరేణి కాలరీస్ కంపెనీ ఈ ఏడాది 45 లక్షల మొక్కలను నాటాలని లక్ష్యంగా పెట్టుకుందని, ఇప్పటికే సుమారు ఐదు లక్షల మొక్కలు నాటడం జరిగిందన్నారు. అన్ని ఏరియాల్లో మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఉధృతంగా చేపట్టాలని ఆయన కోరారు . ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ లలిత్ కుమార్ మాట్లాడుతూ ఒక సంస్థకు ఉన్నతాధికారిగా చైర్మన్ గా ఉన్న ఎన్. బలరామ్ స్వయంగా మొక్కలు నాటుతూ అందరికి స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయనను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఎంఓఏఐ అధ్యక్షులు బి.మల్లేష్, ఏఐటియుసి, డిప్యూటీ సెక్రటరీ మద్దీ ఎల్లయ్య, సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్, ఏరియా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.